RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 25 జూలై 2025 శుక్రవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:50

## ఏ నిమిషం కూడా మిమ్మల్ని మర్చిపోను... విస్మరించను

**వచ్చే సోమ, మంగళ వారాల్లో నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై చర్చిద్దాం**

**ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ కోర్టు పరిధిలోని అంశం**

**ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో... న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం**

**టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**





**ఖమ్మం ప్రతినిధి జులై 24 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా వైరా ఏ నిమిషం కూడా జర్నలిస్టులను మర్చిపోను విస్మరించనని ఇందిరమ్మ ప్రభుత్వ ఏర్పడ్డంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని గత 18నెలలుగా ప్రజాపాలన సజావుగా సాగడంలో వారి సహకరం ఉందని వారి న్యాయపరమైన కోరికలు తీర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. వైరాలోని శబరి గార్డెన్స్లో గురువారం జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే... రంగ రంగ వైభవంగా వైరా పట్టణంలో ఏర్పాటు చేసుకున్న ఐజేయూ మహాసభకు నేను రావడం ఆనందంగా ఉంది. పదేండ్ల పాటు అధికారంలో ఉన్న ఆనాటి ప్రభుత్వంలో నేనూ కొంతకాలం ఉన్నప్పటికీ మీకోసం ఏమి చేయలేని నిస్సహాయక స్థితిలో కొనసాగాను. ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను, నిజాన్ని వెలికితీయడంలో మీరు పడ్డ బాధలు నాకు తెలుసు. ఈ జిల్లాలోనే కాదు... రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది ఇబ్బందులు పడ్డ జర్నలిస్టులు ఉన్నారు. మీరు కోరుకున్న మూడు కోరికల్లో ఒకటి ఇండ్ల స్థలాల కేటాయింపు సుప్రీం కోర్టు పరిధిలో ఉంది. ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం. నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై సోమ లేదా మంగళవారాల్లో చర్చించి ఎలా చేస్తే బాగుంటుందో ఓ నిర్ణయం తీసుకుందాం. దీనిపై ఓ స్పష్టత వస్తే హెల్త్ కార్డులు ఇవ్వడమనేది పెద్ద ఇబ్బంది కాదు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చేదాంట్లో జర్నలిస్టులు కూడా ప్రధాన పాత్ర పోషించారు. ఎట్టి పరిస్థితుల్లో నేను కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానీ మీ న్యాయమైన కోరికలను నెరవేర్చే దాంట్లో పాజిటివ్ దృక్పథంతో ముందుంటామని మరోమారు స్పష్టంగా చెప్ప దల్చుకున్నాను ఏదైనా ఓ నిర్ణయం తీసుకుంటే అది కాంప్లికేటెడ్ కావొద్దని... ఏ ఒక్కరూ కూడా వేలెత్తి చూపొద్దని ఉద్దేశ్యంతో మీడియా మిత్రుల కోరికల అమలుకు కాస్తా జాప్యం జరుగుతుంది. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఈ ప్రభుత్వం ఇవ్వదని పేర్కొంటూ ఈ సభకు ఆహ్వానించిన సభ్యులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు

## సోనియా గాంధీ రాసిన లేఖ నాకు ఆస్కార్ లాంటిది: రేవంత్ రెడ్డి

**కులగణనను తెలంగాణ మోడల్ అని కాకుండా రేర్ మోడల్ అనవచ్చన్న సీఎం**

**రాహుల్ గాంధీ ఆత్మతో నా ఆత్మ కలిసినందునే ముఖ్యమంత్రిని అయ్యానని వ్యాఖ్య**

**కులగణన విషయంలో తెలంగాణ మోడల్ గురించి దేశమంతా చర్చ సాగుతోందన్న ముఖ్యమంత్రి**



కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియా గాంధీ తనను మెచ్చుకుంటూ లేఖ రాశారని, ఇది తనకు ఆస్కార్, నోబెల్ బహుమతి వంటిదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణనను తెలంగాణ మోడల్ అని కాకుండా రేర్ మోడల్ అని కూడా అనవచ్చని వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎవరూ కులగణన చేయలేదని, అందుకే రేర్ మోడల్ అనవచ్చని అభిప్రాయపడ్డారు.

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎన్ని అభివృద్ధి, సంక్షేమ పనులు చేసినప్పటికీ, సోనియా గాంధీ రాసిన లేఖనే తనకు గొప్ప అని వ్యాఖ్యానించారు. మీది కాంగ్రెస్ పార్టీ కాకపోయినా ముఖ్యమంత్రి ఎలా అయ్యారని అందరూ అడుగుతున్నారని, అయితే రాహుల్ గాంధీ ఆత్మతో తన ఆత్మ కలిసిందని ఆయన వ్యాఖ్యానించారు.

రాహుల్ గాంధీ మనసులో అనుకున్న పనులను తాను చేయాలని సంకల్పించానని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన అనుకున్నవన్నీ తాను చేశానని, అందుకే ఇప్పుడు కులగణన విషయంలో తెలంగాణ మోడల్ గురించి దేశమంతా చర్చ జరుగుతోందని ముఖ్యమంత్రి అన్నారు. రాహుల్ గాంధీ ఏమైనా చెప్పారంటే అది తనకు బంగారు గీత అని స్పష్టం చేశారు.

## రాహుల్, ఖర్గేలతో రేవంత్ రెడ్డి భేటీ





న్యూ ఢిల్లీ లోకసభ విపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం సమావేశమయ్యారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే తీరును, రాష్ట్ర శాసన సభ ఆమోదించిన బిల్లులపై రాహుల్ గాంధీ, ఖర్గేకు రేవంత్ రెడ్డి వివరించారు.

## నేడు దేశానికి తెలంగాణ కులఘనన ఆదర్శంగా నిలిచింది మహేష్ కుమార్ గౌడ్




ఢిల్లీలోని ఇందిరా భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులఘనన పై పవర్ పాయింట్ ప్రెసెంటిషన్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, వాకాటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో జనాభా ప్రకారం ఎవరి వాటా వారికి అందాలని ప్రభుత్వ ఫలాలు సమానంగా అందినవుడే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని రాహుల్ గాంధీ సంపూర్ణంగా నమ్మారని అన్నారు. ఆయన ఆలోచన విధానం ప్రకారమే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లు, మంత్రి వర్గం ప్రత్యేక శ్రద్ధ తీస్కొని కులఘనన అన్ని రకాల అంశాలను పరిగణనలోకి తీసుకొని పూర్తి చేసారని అన్నారు.నేడు దేశానికి తెలంగాణ కులఘనన ఆదర్శంగా నిలిచిందని దేశంలో జనఘననతో పాటు కులఘనన చేస్తామని ప్రకటించడం రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ విజయమని అన్నారు.42 శాతం బిసి రిజర్వేషన్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకుందని అన్నారు. దేశం మొత్తం బిసి రిజర్వేషన్లు అమలు చేసేందుకు ఇది అంకురార్పణ అన్నారు. ఎన్నో ఏళ్ల బిసి కలలను అందరూ సహకరించి అమలు అయ్యేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేసారు

## ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేయడానికి జర్నలిజం వారధి

**ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేయడానికి జర్నలిజం వారధి అని, రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ సి.ప్రియాంక**



**రంగారెడ్డి జిల్లా ప్రజాబలం ప్రతినిధి**గురువారం నాంపల్లి మీడియా అకాడమీలో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జర్నలిస్టుల ప్రయోజనం కోసం అవసరమైన సౌకర్యాలను అందించడంలో మీడియా అకాడమీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, అకాడమీకి అన్ని విధాలుగా మద్దతు ఇస్తామని ఆమె అన్నారు. పాత రోజుల్లో వార్తలను అందించే పద్ధతి చాలా కష్టంగా ఉండేదని, కానీ ఇప్పుడు వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా వార్తల సమాచారం అందరికీ సెకన్లలో చేరుతుందని ఆమె అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల మధ్య జరిగే ప్రతి విషయాన్ని ప్రజలకు అందించడంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైనదని ఆమె అన్నారు. ఈ సమాజంలో ఏమి జరిగిందో ప్రజలకు నిజచిగా నిక్కచ్చితంగా, నిజాయితీగా తెలియజేయాలని, మీరు అందించే సమాచారం ఆధారంగానే ప్రజలు విషయాలు తెలుసుకుంటారని ఆమె అన్నారు.

అకాడమీ ద్వారా మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు పెన్షన్ అందించడం, వారికి సహాయం చేయడం వల్ల చాలా మంది పిల్లల చదువుకు గొప్ప ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుందని, వారికి సంబంధించిన బీమా పథకంలో ఉన్న లోపాలను సరిదిద్ది సక్రమంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. విధుల్లో ఉండి ప్రమాదాల్లో గాయపడి పని చేయలేని వారికి ఆర్థిక సహాయం అందిస్తామని, ప్రభుత్వం అనేక ఇతర సంక్షేమ పథకాలను అందిస్తుందని, ప్రభుత్వం తన శాఖ ద్వారా జర్నలిస్టులకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తుందని ఆమె అన్నారు. అనంతరం పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు.

ఈ సమావేశాన్ని నిర్వహించిన మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల ప్రమాదాలకు గురై పని చేయలేని 180 మంది జర్నలిస్టుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. అదేవిధంగా, మరణించిన వారి కుటుంబ సభ్యులకు అకాడమీ రూ. 3 వేల పెన్షన్ అందిస్తుందని చెప్పారు. వారి పిల్లల ఎల్కేజీ నుండి 10వ తరగతి వరకు చదువుకు అవసరమైన ఫీజులను అకాడమీ చెల్లిస్తుందని ఆయన అన్నారు. ఈ అకాడమీ ద్వారా ఎడిటర్లు, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక శిక్షణ తరగతులు, సెమినార్లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఇప్పటివరకు, 4 జిల్లాల్లో శిక్షణ తరగతులు , సెమినార్ లు నిర్వహించామని అన్నారు. నిర్వహిస్తున్నారు. మరో మూడు రోజుల్లో, నైపుణ్యం కలిగిన జర్నలిస్టులకు శిక్షణ ఇవ్వడానికి మరికొన్ని జిల్లాల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఈ రోజు ప్రసంగాలలో దిశ ఎడిటర్ మార్కండేయ వార్తలు, కథనాలపై సంక్షిప్త ప్రజెంటేషన్లు ఇచ్చారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద రెడ్డి క్రైమ్ న్యూస్ పై, మరియు 99%ంఎ% చీఫ్ ఎడిటర్ బాలనారాయణ శిక్షణా తరగతులలో డిజిటల్ మీడియాపై ప్రసంగించారు.

సమావేశంలో రంగారెడ్డి జిల్లా %ణ=ణూ% పిడి శ్రీలత పాల్గొని %ణ=ణూ% విధానాలను, సెర్ఫ్ ద్వారా మహిళలకు అందించే వడ్డీ లేని రుణాలను వివరించారు. అనంతరం శిక్షణ పొందిన జర్నలిస్టులకు సర్టిఫికెట్లను అందజేశారు.

మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, రంగారెడ్డి జిల్లా ప్రజా సంబంధాల అధికారి పి.సి. వెంకటేశం పాల్గొన్నారు.

## మంత్రి దామోదర్ రాజనర్సింహా అందోల్ లో ఆకస్మిక పర్యటన

వార్తా 2 లో

# ప్రజాబలం

25 జూలై 2025 శుక్రవారం

## నకిలీ విత్తులతో రైతులు చిత్తు

ప్రతిసారి నకిలీ విత్తనాలతో రైతులు మోసపోతున్నారు. దేశానికి అన్నం పెట్టేటువంటి రైతులు దళారుల చేతిలో మోసపోతు గోసపడుతున్నారు. వానాకాలం ప్రారంభమైతే చాలు దుక్కులన్నీ చదును చేసుకుని, పంట లు వేసుకోవడానికి సిద్ధంగా ఉంటాయి. ఇక వారికి కావాల్సింది నాణ్యమైనటువంటి విత్తనాలు. ఈ నాణ్యమైనటువంటి విత్తనాలకోసం వారు వారికి దగ్గరలో ఉన్నటువంటి ప్రైవేటు ఫర్టిలైజర్స్ షాపులపైన ఆధారపడుతుంటారు.అందులో కొంతమంది నాణ్యమైన విత్తనాలను రైతులకు ఇస్తే, కొంతమంది డబ్బే ప్రధానంగా నకిలీ విత్తనాలను విక్రయిస్తూ సంపాదిస్తున్నారు. ఇటీవల కాలంలో రకరకాల పేర్లతో, రకరకాల కంపెనీలతో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వర్షాలు ప్రారంభం కావడంతో నిషేధిత బిటి 3 (లూజ్) విత్తనాల విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్నాయి. గ్రామాలకు సంబంధించిన కొంతమంది ఓ ముఠాగా ఏర్పడి చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుండి నకిలీ బీటి 3 విత్తనాలను దిగుమతి చేసి రైతులకు కిలో రూ. 3000 లకు రైతులకు విక్రయిస్తున్నారు. ఇవేకాక రైతులు పెట్టేటువంటి పత్తి, వరి, మొక్కజొన్న, ఇతర పంటలకు సంబంధించిన, కూరగాయల, పండ్ల పంటలకు సంబంధించిన నకిలీ విత్తనాలు మార్కెట్లలో చాలాచోట్ల పట్టుబడుతున్నాయి. నకిలీ విత్తనాలే కాకుండా నకిలీ మందులు కూడా అనేకంగా ఉన్నాయి. పంటపై పిచికారి చేసేందుకు ప్రభుత్వ నిషేధిత గ్లైపోసెట్ మందులు సైతం ముందస్తుగానే సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ప్రతి వానకాలం సీజన్‌లో కొంత మంది ముఠా సభ్యులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిసినప్పటికీ సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు తూతూ మంత్రంగా ఎరువుల దుకాణాల తనిఖీలు చేస్తున్నామంటూ చేతులు దులుపుకోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది.

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నకిలీ బిటి 3 విత్తనాల అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అవి మంచి విత్తనాలను తీసుకొచ్చినటువంటి రైతులు వారి పొలాల్లో నాటి కొద్దిరోజుల తర్వాత పూత ఖాతా రాకపోవడం వల్ల అవి నకిలీ అని గుర్తించి అధికారులకు సమాచారం ఇస్తున్నారు. పంట వేసిన తర్వాత దానికి కొంత పెట్టుబడి కూడా పెట్టడం జరుగుతుంది. మరి ఈ నకిలీ విత్తనాలను గుర్తించడానికి రైతులకు అనేక అవగాహన కార్యక్రమాలు పెట్టినప్పటికీ, చదువు లేనటువంటి వారు వాటిని గుర్తించలేకపోతున్నారు.ముందుగా వారు కొనే ప్రతి విత్తనానికి ఫర్టిలైజర్ షాపుల యజమానితో రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి. విత్తన అనుమతులు పొందిన మంచి కంపెనీల గుర్తింపు పొందిన డీలర్ల నుంచే విత్తనాలు కొనాలి. ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందినటువంటి లైసెన్స్ కలిగినటువంటి డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు తీసుకోవాలి. స్థానికంగా ఉన్న ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాలు, ప్రభుత్వ వ్యవసాయ పనిముట్లు విత్తనాలు విక్రయించేటువంటి వారి వద్ద మాత్రమే విత్తనాలను తీసుకోవాలి. విత్తనాల బ్యాగును క్షుణ్ణంగా పరిశీలించి, దానిపైన ఉండే హాలో గ్రామ్ ఉందో లేదో సరిచూసుకొవాలి. ప్రతి బ్యాగ్‌కు బార్ కోడ్ ఉంటే దాన్ని స్కాన్ చేసినట్లయితే దాని పూర్తి వివరాలు మనకి కనిపిస్తాయి. విత్తన సంచి వెనక స్టిక్కర్ ఉందో లేదో చూసుకోవాలి. ప్రైవేటు కంపెనీల విత్తన సంచుల వెనుక భాగంలో పచ్చరంగు ట్యాగ్ అంటే రూట్ ఫుల్ లేబుల్ అని, లేదా నీలి ట్యాగ్ ఆధారంగా సర్టిఫైడ్ సీడ్ అని గుర్తించాలి. పత్తి, మిరప వంటి విత్తనాలకు పచ్చ ట్యాగ్ ఉండేలా చూసుకోవాలి. ప్రతి ట్యాగ్ పైన లైసెన్స్ లార్డ్ నెంబర్ క్యూఆర్ కోడ్ ఉంటేనే అది నమ్మకమైన విత్తనంగా గుర్తించాలి. మరొక ముఖ్య విషయం ఏమిటంటే ప్యాకింగ్ తేదీ, చెల్లుబాటు గల తేదీలను ముద్రించబడి ఉన్నాయా లేదా అనేది చూసుకోవాలి. అలా లేని వాటిని కొనొద్దు. ఇవే కాకుండా జీవసాంకేతికతను ఉపయోగించి జన్యు శాతం వంటి ప్రమాణాలు తప్పక మొలక శాతం 80 కంటే ఎక్కువ. జన్యు శాతం 98 కంటే ఎక్కువగా ఉండేలా చూడాలి. ఇలా చూసుకుని ఉన్నప్పుడే రైతులు నకిలి విత్తనాలు నుండి ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారు. లేకపోతే అధిక నష్టం వాటిల్లవచ్చు. అందుకే ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రైవేటు విత్తన విక్రయ కేంద్రాల పైన దాడులు జరిపి అవి మన్నికైనవా కావా అనేటువంటిది చూసుకోవాలి. వాటి తయారీ కేంద్రాలకు వెళ్లి విత్తనాలను పరీక్ష చేయాలి. పకడ్బందీ చర్యలు తీసుకుంటేనే నకిలీ విత్తనాలను అరికట్టవచ్చు.

## మంత్రి దామోదర్ రాజనర్సింహ అందోల్ లో ఆకస్మిక పర్యటన





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూలై 24 ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, నియోజకవర్గ పర్యటనలో చౌటకూర్ – జోగిపేట,మండలాలలో పర్యటనలో భాగంగా 24,7,2025,రోజు చౌటకూర్ మండల కేంద్రంలో ఉన్న హొటల్ లో, స్థానిక నాయకులతో కలిసి మాట్లాడారు, హొటల్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు, హొటల్ లో తయారు చేస్తున్న, వంటకాలను పరిశీలించారు, ఫుడ్ సేఫ్టీ,నిబంధనలు పాటించాలని హొటల్ నిర్వాహకులను కోరారు, చౌటకూర్, మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న, (కేజీబీవీ) స్కూల్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్, నిర్మాణాల కోసం స్థల పరిశీలన చేశారు, అనంతరం సుల్తాన్పూర్ (జేఎన్టీయూ ) కాలేజీ ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించారు( జేఎన్టీయూ ) విద్యార్థులకు మంత్రి సహకారంతో, అందించిన 100,సైకిల్ ను పరిశీలించారు, ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ, సైకిల్ ను స్వయంగా నడిపి ఆనందం వ్యక్తం చేశారు, సుల్తాన్పూర్ (జేఎన్టీయూ) కాలేజీలో అధునాతన ఆడిటోరియం ను, 200, ఫీట్ల టవర్ ను, అత్యాధునిక సైన్స్ ల్యాబ్ లను నిర్మిస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ, పర్యటనలో భాగంగా అందోల్– జోగిపేటలో నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీ నిర్మాణ పనులను పరిశీలించారు, నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని, మంత్రి అధికారులకు సూచించారు, ఈ పర్యటనలో మంత్రి దామోదర్ రాజనర్సింహ, వెంట ఆర్డీవో పాండు, మండల రెవెన్యూ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు...

## మహిళలకు సాధికారత కల్పించడానికి

### అన్ని జీవనోపాధి అంశాలలో బలోపేతం చేయడానికి మహిళా శక్తి కార్యక్రమం

### కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**జగిత్యాల,ప్రజాబలం ప్రతినిధి** :మహిళలకు సాధికారత కల్పించడానికి అన్ని జీవనోపాధి అంశాలలో వారిని బలోపేతం చేయడానికి మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.గురువారం రోజున జిల్లాలో మున్సిపల్ పార్క్ ఎదురుగా ఆనంద్ భవన్ టౌన్ హాల్ లో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు సాధికారత కల్పించడానికి, అన్నీ జీవనోపాధి అంశాలలో మహిళలను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదే విధంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా వివిధ రకాల కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ మాఫీ కింద 2 వేల 670 స్వశక్తి సంఘాలకు 3 కోట్ల 11 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. వడ్డీ లేని రుణాల కింద 123 సంఘాలకు 17 కోట్ల రూపాయలను, స్త్రీ నిధి బ్యాంకు ద్వారా 25 పట్టణ మహిళా పొదుపు సంఘాలకు 17 లక్షల రూపాయల చెక్కును పంపిణీ చేశారు. మహిళల ఆదాయం పెంచెందుకు స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, పాడి పశువుల పెంపకం, ఇందిరా శక్తి క్యాంటీన్, ఆర్టిసి కు అద్దె బస్సులు, పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు.ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 70 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా జగిత్యాల నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మౌళిక వసతుల ఏర్పాటులో మహిళలను భాగస్వామ్యం చేస్తూ వారికి పనులను కేటాయించడం జరిగింది. 138 ప్రభుత్వ స్కూళ్ళలో 2 కోట్ల 53 లక్షల నిధులతో మరమ్మతులు చేయించడం జరిగింది. జగిత్యాల నియోజకవర్గం కు 3 కొత్త బస్సులు బీర్ పూర్, సారంగాపూర్, రాయికల్ కు మంజూరు అయినట్లు తెలిపారు.ఆనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి మహిళ సభ్యురాలికి ప్రమాద బీమా, లోన్ బీమా కల్పించామని, ఎవరైనా ప్రమాదంలో మరణిస్తే కుటుంబ సభ్యులకు 10 లక్షల పరిహారం అందుతుందని, సహజ మరణం పొందితే ఆ సభ్యురాలు పేరిట ఉన్న రుణం గరిష్టంగా 2 లక్షల వరకు మాఫీ అవుతుందని అన్నారు. ఏకరూప దుస్తులు కుట్టడం ద్వారా జిల్లాలో 134 మహిళలకు నూతన కుటీర వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేశామని దీని ద్వారా వీరు 7 లక్షల 94 వేల రూపాయల ఆదాయం పొందినట్లు తెలిపారు. జిల్లాలోని మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు పెట్టామని అన్నారు. జగిత్యాల మండలం తాటిపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద వెయ్యి మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నామని, అదే విధంగా జగిత్యాల మండలం చల్ గల్ గ్రామంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయుటకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రఘువరన్, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బిఆర్ఎస్ తీరు దొంగే దొంగ అన్నట్టు ఉంది: విప్ ఆది శ్రీనివాస్



**నాంపల్లి గాంధి భవన్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ జూలై 24 ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బిఆర్ఎస్ తీరు దొంగే దొంగ అన్నట్టు ఉందని విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు.గురువారం గాంధి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ 10 ఏళ్ల పాటు ఫోన్ ట్యాపింగ్ చేసి దొరికిపోయిన దొంగలు ..కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆడిపోసుకునే విధంగా సొంత ప్రత్రికలో రోత రాతలు రాస్తున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ దొంగల పాపం పండిది..లోక్ సభ ఎన్నికలో గుండు సున్నా కు పరిమితమయ్యారు ఫోన్ ట్యాపింగ్ లో సూత్రధారులు, పాత్రధారులు పాత్ర తేలాల్సి ఉంది కలుగులో దాకున్న కూడా ఫోన్ ట్యాపింగ్ నిందితులను వదిలే ప్రసక్తే లేదు మా నాయకుడు దమ్మున్న వారు మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ..బిఆర్ ఎస్ లో నియంతృత్వ పోకడలు ఎక్కువ కాంగ్రెస్ ప్రభుత్వం అంటే పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం చేసే బిఆర్ ఎస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎదురుదెబ్బ తప్పదని హెచ్చరించారు. ప్రతిపక్ష పాత్ర పోషించలేక ఫాం హౌస్ కి పరిమితమయ్యారు మీ పత్రికల్లో మీరే రాసుకొని డబ్బా కొట్టుకోండి.. మీ పత్రికలో రోత రాతలు మానుకోకుంటే ఫోన్ ట్యాపింగ్ తో సినీతారలు, జడ్జీలు, భార్య భర్తలు మాట్లాడుకున్న మాటలను విన్నారని కవితే బహిరంగంగా చెబుతున్నారు ఫోన్ ట్యాపింగ్ బురద మాకు అంటించే ప్రయత్నం చేస్తున్నారు× ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులు లెక్క తేలాల్సి ఉంది బిఆర్ఎస్ పార్టీనుంచి తెలంగాణ పదం తొలగించిన రోజే పేగు బంధం తెగిపోయింది మహాలక్ష్మి పథకంతో మహిళలకు 200 కోట్ల ప్రయోజనం కలిగింది పదేళ్ల హయంలో పది రేషన్ కార్డులు ఇవ్వలేదు బిఆర్ ఎస్ పదేళ్లలో ఏ ఒక్క నియోజక వర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇచ్చిన పాపాన పోలేదు ధనిక రాష్ట్రం కాస్తా 7 లక్షల కోట్లకు అప్పులు కట్టే దుస్థితి దాపురించిందని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ,బీసీ కుల గణన చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధి నిరూపించుకుంది ఫోన్ ట్యాపింగ్ నిందితులను వదిలి పెట్టే ప్రసక్తే లేదు కేటీఆర్ లోకేష్ తో భేటీ అయ్యారని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యల్లో తప్పేముంది. వారి భేటీకి ఫోన్ ట్యాపింగ్ కి సంబంధం లేదు ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన కర్మ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు ఫోన్ ట్యాపింగ్ బురద కాంగ్రెస్ పార్టీకి అంటించే ప్రయత్నం బిఆర్ఎస్ చేస్తోంది ప్రశ్నించే గొంతులకు తెలంగాణ ప్రజలు పట్టం కట్టారు కాళేశ్వరం పై విచారణజరుగుతోంది.సూత్రధారులు , పాత్రధారులను వదిలి పెట్టే ప్రసక్తే లేదు చట్టం తన పని తాను చేసుకొని పోతోంది బిజెపి –బిఆర్ ఎస్ వైఖరి గల్లీలో లొల్లి ఢిల్లీలో దోస్తీ ల ఉందన్నారు.

# దేశంలో నిజంగా పేదరికం తగ్గిందా..?

కేంద్రంలో మోడీ అధికారం చేపట్టి పదకొండేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని, పేదరికం తగ్గిందని, జీడీపీ పెరిగిందని బీజేపీ నేతలు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. వాస్తవాలు మాత్రం మరోలా వున్నాయి. బీజేపీ చెబు తున్న అభివృద్ధి ఎలా ఉందో ప్రతి ఏడాది ఫోర్బ్స్ విడుదల చేస్తున్న నివేదిక చూస్తే తెలిసిపోతుంది. ఈ నివేదిక ప్రకారం మన దేశంలో 2014 లో 70 మంది బిలియనీర్లు ఉంటే, 2025 నాటికి మూడు రెట్లు పెరిగి 205 మంది అయ్యారు. వీరి సంపద 206 బిలియన్ డాలర్ల నుండి 941 బిలియన్ డాలర్లకు (రూ.15.60 లక్షల కోట్ల నుండి రూ.78 లక్షల కోట్లు) పెరిగింది. దేశ జీడీపీ రెండు రెట్లు పెరిగితే, వీరి సంపద నాలుగు రెట్లు పెరిగింది. మిలియనీర్లు 2.5 లక్షల మంది నుండి 7.96 లక్షలకు పెరిగారు. పన్నుల మినహాయింపు, బ్యాంకు రుణాల రద్దు తదితర రూపాల్లో దోచిపెట్టడం మూలంగా వీరి సంపద ఒకేసారి పెరిగిపోయింది. దేశ సంపద ఒక్కశాతం మంది దగ్గర 51 శాతం పోగుబడి మిగిలిన 99శాతం మంది దివాలా తీశారు. ఇదే బీజేపీ ప్రభుత్వం చెబుతున్న అభివృద్ధి. కార్పొరేట్ల అభివృద్ధి.ప్రజలది కాదు. నిన్నగాక మొన్న ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశంలో పేదరికం 5.3 శాతానికి తగ్గింది. మరోవైపు సరైన తిండి లేక 70 శాతం మంది పౌష్టికాహార లోపంతో బాధ పడుతున్నారని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. పేదరికం తగ్గితే, తిండి లేనివారు ఎలా పెరిగారు? అత్యంత పేదరిక దేశాల్లో రోజుకు 2.15 డాలర్లు (రూ.179.30) లోపు ఆదాయం వచ్చిన వారు పేదలు. మనలాంటి దేశాల్లో రోజుకు 3.15 డాలర్లు (రూ.262) ఆదాయం లేనివారు పేదలు. ఇది ప్రపంచ బ్యాంకు లెక్క. భారతదేశ గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు రూ.137, పట్టణాల్లో రూ.233 మాత్రమే సంపాదిస్తున్నారని కేంద్ర ప్రభుత్వం చేసిన గృహ వినియోగదారుల సర్వే (హెచ్.సి.ఇ.ఎస్) తేల్చింది. అత్యంత పేద దేశాల్లో కన్నా మన దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారి సంపాదన తక్కువ. ఈ లెక్కన గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న 61 శాతం మంది పేదలే. పట్టణాల్లో 3.15 డాలర్లు కన్నా తక్కువ సంపాదిస్తున్న వారందరూ పేదలే. కాబట్టి పేదరికం తగ్గిందని ప్రపంచ బ్యాంకు చెప్పిన లెక్క తప్పు.

పేదరికం మూలంగా 52.6 శాతం మంది బాలలు ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం వంటి ఏదో ఒక రకమైన సమస్యతో బాధ పడుతున్నారని కుటుంబ ఆరోగ్య సర్వే చెప్పింది. 70 శాతం మంది పౌష్టికాహార లోపంతో ఉన్నారని ఇప్పుడు గణాంక శాఖ చెప్పింది. అందుకే కేంద్ర ప్రభుత్వం పౌర సరఫరాల ద్వారా 81.30 కోట్ల మందికి 2028 వరకు ఉచితంగా ఐదు కేజీల బియ్యాన్ని ఇవ్వాలని నిర్ణయించింది. ఈ 11 ఏళ్లలో కార్మికుల వేతనాలు 0.1 నుండి 1.1 శాతం మధ్య పెరిగాయి. అది కూడా గ్రామీణ ప్రాంతాల్లోనే. నిత్యావసరాల ధరలు మాత్రం 63 శాతం, విద్య, వైద్యం, ఇతర ధరలు 180 శాతం పెరిగాయని వినియోగదారుల ధరల సూచిక చెప్పింది. ఈ పదకొండేళ్లలో కార్మికుల వేతనాలు పెరగలేదు. నిజవేతనాలు తగ్గాయి. ధరలు పెరిగాయి. మరి పేదరికం ఎలా తగ్గింది? ఈ వాస్తవాలను వదిలేసి నిటి ఆయోగ్ పేదరికం తగ్గిం దని చెప్పింది. దానినే ప్రపంచబ్యాంకు వల్లె వేసింది. పైవాస్తవాలను పరిగణించకుండా పేదరికం తగ్గిందని ప్రచారం చేయడం మోడీ ప్రభుత్వం ఆడుతున్న మరో పెద్ద అబద్ధం. 2014 నుంచి 2022 మధ్య కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు 22.03 కోట్ల మంది నిరుద్యోగులు (యు.పి.ఎస్.సి, ఐ.బి.పి.ఎస్ వంటి సంస్థలు ప్రకటించిన ఖాళీ పోస్టులకు) దరఖాస్తు చేశారు. వారిలో 7,22,311 (కేవలం 0.3 శాతం) మందికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. 2023లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఖాళీ పోస్టులే 9.64 లక్షలు. అంటే 11 సంవత్సరాలలో ఇచ్చిన ఉద్యోగాల కన్నా నింపకుండా మిగుల్చుకున్న ఉద్యోగాలే ఎక్కువ. పహల్గాం సమయంలో అవసరమైన సైనికులు మన దగ్గర లేరని, లక్ష పోస్టులు ఖాళీగా ఉన్నాయని మాజీ సైనిక అధికారులు ఆందోళన చెందిన విషయం మనకు తెలుసు. రైల్వేలో 3.5 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఐఐటి, ఐఐఎం, ఐఐఐటి, ఎన్ఐటి వంటి ప్రసిద్ధ విద్యాసంస్థల్లో 56.18 శాతం బోధన, బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ పరిశ్రమల్లో 2014లో 17.3 లక్షల ఉద్యోగులు ఉంటే 2024 నాటికి 14.6 లక్షలకు కుదించబడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో లక్షల్లో పోస్టులు ఖాళీగా ఉన్నా భర్తీ చేయకుండా యువతను మోడీ ప్రభుత్వం మోసం చేస్తున్నది.

## దేవ దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసం

## -నేటి నుండి శ్రావణ మాసం ప్రారంభం



శ్రావణ మాసంలో ప్రతి ఇల్లు ఆలయాన్ని తలపిస్తుంది. నెల రోజుల పాటు ఉదయం , సాయంత్రం భగవన్నామస్మరణతో మారు మోగుతాయి. శ్రావణంలో చేపట్టే ఎలాంటి కార్యానికైనా ఎంతో పవిత్రత ఉంటుందంటున్నారు పండితులు. అంత గొప్ప పవిత్రమాసం శుక్రవారంతో ప్రారంభమైంది. అంతేకాకుండా ఈ నెలలో ఎన్నో మంచి రోజులు , విశిష్ట పండుగలు రానున్నాయి.సనాతన ధర్మంలో (హిందూ) చంద్రమానం ప్రకారం మనకున్న పన్నెండు మాసాల్లో ఐదవది ఎంతో పవిత్రత కలిగినటువంటింది శ్రావణమాసం. ఈ నెలలో పౌర్ణమినాడు చంద్రుడు శ్రావణ నక్షత్రంలో సంచరించడం వలన ఈ మాసానికి శ్రావణమాసం అని పేరు వచ్చింది.వర్ష రుతువు ప్రారంభమవుతుంది. త్రిమూర్తుల్లో స్థితికారుడు దుష్ట శిక్షకుడు , శిష్ట రక్షకుడు అయిన మహావిష్ణువుకు ఆయన దేవేరి(భార్య) మహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన మాసం శ్రావణమాసంగా చెప్పుకుంటారు. వివిధరకాల పూజలు , వ్రతాలు ఆచరించడం వల్ల విశేష ఫలితాలు ప్రసాదించే దివ్యమైన మాసంగా పెద్దలు చెబుతారు. మహావిష్ణువు జన్మనక్షత్రం శ్రావణ నక్షత్రం కావడం , అటువంటి పేరుతో ఏర్పడిన శ్రావణమాసం మహావిష్ణువు పూజకు ఎంతో ఉత్కృష్టమైనది. ఈ మాసంలో చేసే దైవ కార్యాలకు ఎంతో శక్తి ఉంటుందని వేద పురాణాలు చెబుతున్నాయి. శివారాధనకు ఎంతో విశిష్టత: శ్రావణమాసం దక్షిణాయనంలో వచ్చే విశిష్టమైన మాసాల్లో శ్రావణమాసం ఒకటి. ఈ మాసం శివపూజకు విశిష్టమైనది. ముఖ్యంగా భగవదారాధనలో శివ , కేశవ భేదం లేకుండా పూజించడానికి విశేషమైనది. ఈ నెలలో చేసే ఏ చిన్న దైవకార్యమైనా కొన్ని వేల రెట్లు శుభ ఫలితాన్నిస్తుందని ప్రతీతి. సోమవారాలు పగలంతా ఉపవాసం ఉండి రాత్రి వేళలో స్వామివారికి రుద్రాభిషేకాలు , బిల్వార్చనలు చేస్తే పాపాలు కడతేరుతాయని శాస్త్ర వచనం.సోమవారాల్లో శివుడి ప్రీత్యా ర్థాం ఈ వ్రతాన్ని (ఉపవాసదీక్షను) చేయాలి. ఈ వ్రతంలో ఉపవాసం ఉండగలిగినవారు పూర్తిగా , అలా సాధ్యంకానీ పక్షంలో రాత్రి పూజ ముగిసిన అనంతరం ఆహారాన్ని భుజించవచ్చు. ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల అనేక శుభ ఫలితాలు కలుగుతాయి.వీటికి తోడు శ్రావణ శుక్ల పక్షంలో గల పదిహేను రోజులు ఎంతో విశేషమైన రోజులనీ ఒక్కోరోజు ఒక్కో దేవుడికి పూజలు చేయాలని వేద శాస్త్రలు చెబుతున్నాయి. ఈ మాసంలో భక్తితో ఆచరించే ప్రతి పూజకు తగిన ప్రతిఫలం ఉంటుందంటున్నారు పండితులు. మంగళ గౌరీ వ్రతం: శ్రావణ మాసంలో అన్ని మంగళవారల్లో చేసే వ్రతమే మంగళగౌరీ వ్రతం. దీన్ని శ్రావణ మంగళవార వ్రతం అనీ , మంగళగౌరీ నోము అని వివిధ రకాలుగా పిలుస్తుంటారు. ఈ వ్రతాన్ని గురించి నారధుడు సావిత్రికి , శ్రీకృష్ణుడు ద్రౌపదికి తెలిపినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ వ్రతాన్ని కొత్తగా పెళ్లి అయిన వారు ఆచరించాలి. వివాహమైన తర్వాత వచ్చే శ్రావణంలో ఈ వ్రతాన్ని చేయడం ప్రారంభించాలి. శ్రావణమాసంలో వచ్చే అన్ని మంగళవారాల్లో ఈ వ్రతం క్రమం తప్పకుండా చేయాలి. ఐదు సంవత్సరాల పాటు మంగళగౌరీ వ్రతాన్ని ఆచరించి ఉద్వాపన చేయాలి. దీంతో వారు నిండు సుమంగళిగా ఉండడమే కాకుండా వారి కుటుంబంలో సుఖశాంతులు, అష్ట ఐశ్వర్యాలు ఉంటాయి. వరలక్ష్మీ వ్రతం : శ్రావణమాసంలో పూర్ణిమకు ముందు వచ్చే శుక్రవారం ఈ వ్రతం చేయాలి. ఒకవేళ అప్పుడు వీలుకాకుంటే శ్రావణ మాసంలో మరొక శుక్రవారమైనా ఈ వ్రతం ఆచరించవచ్చు. పూజ మండపంలో నిండు కలశాన్ని ఏర్పాటు చేసుకుని దానికి వరలక్ష్మీ దేవి ముఖప్రతిమను అలంకరించి పూజ చేయాలి. తర్వాత తొమ్మిది ముడులతో తోరణాన్ని తయారు చేసి పూజ చేసిన అనంతరం ఈ శ్లోకాని పఠించాలి. శ్లోకం : బధ్నామి దక్షిణే హస్తే నవసూత్రం శుభప్రదం పుత్ర పౌత్రాభివృద్ధించ దేహిమే రమే అని పఠిస్తూ కంకణం చేతికి కట్టుకోవాలి. అలాగే మంత్రాలను పఠిస్తూనే ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చి ఆశీర్వాదాలు తీసుకోవాలి. ఈ వ్రతం స్వయంగా శివుడు పార్వతీదేవికి సూచించి సౌభాగ్యం , మంగళ్య బలాన్ని వివరించినట్లు ప్రసిద్ధి. శ్రావణ మాసంలోని విశిష్టతలు..శుక్ల ద్వాదశి, దామోదర ద్వాదశి అని ఈ మాసంలో రెండు శుభ దినాలున్నాయి. శుక్ల పక్ష ఏకాదశి నాడు ఉపవాసం ఉండి మహావిష్ణువును పూజించినట్లయితే మోక్షం లభిస్తుంది. శుక్ల పక్ష పౌర్ణమి: శ్రావణపౌర్ణమి , రాఖీ పౌర్ణమిగా జరుపుకునే ఈ రోజు సోదర , సోదరీ సంబంధానికి సూచికగా రక్షబంధనం జరుపుకుంటున్నాం. అంతే కాకుండా ఈ రోజున నూతన యజ్ఞోపవిత్రధారణ , వేదభ్యాసాన్ని ప్రారంభం చేస్తారు.కృష్ణపాద్యమి , హయగ్రీవ జయంతి , కృష్ణపక్ష విదియ , రాఘవేంద్ర స్వామి ఆరాధన వంటి ముఖ్య రోజులు వచ్చేవి శ్రావణమాసంలోనే. కృష్ణాష్టమి , పొలాల అమావాస్య , గోవులను పూజించడం వంటివి సైతం ఈ నెలలో రావడం ప్రత్యేకత. ఎన్నో విశిష్టతలను సొంతం చేసుకున్న ఈ నెలలో చేయాల్సిన విధులు , పూజలు , వ్రతాలు , నియమాలు , తూచ తప్పకుండా ఆచరిస్తే సకల సౌభాగ్యాలు కలుగుతాయి.

## ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో కోడిగుడ్ల సరఫరా టెండర్ల పర్యవేక్షణకు కమిటీ

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై - 24 (ప్రజాబలం ప్రతినిధి)**ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఏడాదిపాటు కోడి గుడ్ల సరఫరా టెండర్ల పర్యవేక్షణకు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు.కోడిగుడ్ల సరఫరా టెండర్ల పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ చైర్మెన్ గా, జిల్లా విద్యాధికారి, ఆయా రెసిడెన్షియల్ విద్యాలయాలు బాధ్యులు, పశుసంవర్ధక శాఖ అధికారులు సభ్యులుగా ఈ కమిటీ లో ఉంటారని వెల్లడించారు. ప్రభుత్వ వసతి గృహాల నుండి కోడిగుడ్డుల ఇండెంట్ వివరాలు జిల్లా కలెక్టరేట్ కు సమర్పించాలని జిల్లా అడ్మినిస్ట్రేషన్ నుండి నేరుగా సప్లయర్ కు అవసరమైన కోడిగుడ్ల ఇండెంట్ ను సమర్పించడం జరుగుతుందని, గత సంవత్సరం అడ్మిషన్లకు అదనముగా 10% విద్యార్థుల సంఖ్యను పెంచి ఇండెంట్ తయారు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కోడిగుడ్డు బరువు 45 గ్రాముల నుంచి 52 గ్రాములు ఉండాలని, ప్రతి మాసము రెండుసార్లు సప్లై చేయాలని, అర్హత, అనుభవం వారికి నిబంధనల ప్రకారం కోడిగుడ్లు సరఫరా చేసే హక్కులు అందజేస్తామని, కోడిగుడ్ల సరఫరాలో ఆలస్యం చేస్తే పెనాల్టీలు విధిస్తామని కలెక్టర్ తెలిపారు. టెండర్ల విధానం, టెండర్లు ఆహ్వానం, తెరవడం తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజ మనోహర్ రావు, ఆయా విద్యాలయాల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ నిషేధం పై అవగాహన



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 24 (ప్రజాబలం ప్రతినిధి)**ఈరోజు జిల్లా న్యాయ సేవాధికర సంస్థ, రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని సహస్ర జూనియర్ కళాశాలలో ర్యాగింగ్ నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి - కం - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ మాట్లాడుతూ గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు పి. నీరజ ఆదేశాలతో ర్యాగింగ్ నిషేధంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని, విద్యా సంస్థలలో ర్యాగింగ్ చేయడం నేరమని, ర్యాగింగ్ కారణంగా బాధిత విద్యార్థులు అనేక మనోవేదనలు అనుభవించి, కొంతమంది తాము చదువు కొనసాగించలేని పరిస్థితిలోకి వస్తున్నారని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు మరియు ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఎక్కడైనా ర్యాగింగ్ జరిగితే వెంటనే సంబంధిత అధికారులు, పోలీసులకు తెలియజేయాల్సిందిగా కోరారు. ఈ అవగాహన సదస్సులో లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు ఆడెపు వేణు, గెంట్యాల భూమేష్ , కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా.

### శాంతి భద్రతలకు విఘాతం కలిగించేల సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే జైలు శిక్షలు తప్పవు.

### వాస్తవాలు తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

### జిల్లాలో సోషల్ మీడియా ట్రాకింగ్ సెల్ ఏర్పాటు:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్.,



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 24 (ప్రజాబలం ప్రతినిధి)**సామాజిక మాధ్యమాల్లో మతవిద్వేషాలు రెచ్చగొట్టేల,ఒక వర్గాన్ని,పార్టీని టార్గెట్ గా చేసుకొని పోస్టులు పెట్టె వారిపై,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు పెట్టే వారిపై,వాస్తవాలను తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు ఫార్వర్డ్ చేసే వారిపై,ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా పోస్టులు పెట్టె వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ, ఒక ప్రకటనలో తెలిపారు.సామాజికమధ్యమల్లో(ట్విటర్,ఫేస్‌బుక్,వాట్సాప్,ఇతర సోషల్ మీడియా..)వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదని,సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సోషల్ మీడియా ట్రాకింగ్ విభాగం ప్రతి పోస్టును నిశితంగా పరిశీలించడం జరుగుతుందని,జిల్లాలో సోషల్ మీడియా విభాగం ద్వారా సోషల్ మీడియా పోస్టులపై 24ి7 నిరంతరం పోలీస్ నిఘా ఉంటుందని ఈసందర్భంగా హెచ్చరించారు.

సామాజిక మధ్యమల్లో మతవిద్వేషాలు,ఒక వర్గాన్ని,పార్టీని టార్గెట్ గా,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులపై,వాస్తవాలను తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు ఫార్వర్డ్ చేసే వారి సమాచారం సోషల్ మీడియా ట్రాకింగ్ సెల్ 8712537826 నంబర్ కి మెసేజ్ రూపంలో పంపగలరు.

## మంచిరేవుల లో చిరుత సంచారం

రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో చిరుతపులి సంచారం కలకలం రేపింది. రెండు రోజుల క్రితం గ్రేహౌండ్స్ క్యాంపస్ లో కానిస్టేబుళ్లకు చిరుత కనిపించింది. ఉన్నతాధికారులు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో.. క్యాంపస్ లో చిరుత కోసం గాలింపు చేపట్టారు. చిరుత ఆచూకీకోసం రెండు చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన అధికారులుకు ఈరోజు తెల్లవారుజామున రోడ్డు దాటుతూ కనిపించింది.

# ఎమ్మెల్యేలు చెప్పింది వినాలి వీరమల్లు

కాకినాడ, జూలై 24, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కోసం ఇరవై మంది ఎమ్మెల్యేలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారా? అంటే అవుననే అంటున్నారు. జనసేన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల్లో ఆ పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలే ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు కూడా సహకరించడం లేదు. టీడీపీ నేతలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రోటోకాల్ పాటించకుండానే కొందరు అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో జనసేన ఎమ్మెల్యేలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్లినా ఆయన పట్టించుకోవడం లేదని కొందరు అంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కలసి కూర్చుని మాట్లాడితేనే ఈ సమస్యకు తెరపడుతుందని భావిస్తున్నారు. గత ఎన్నికల్లో జనసేన పార్టీ 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయం సాధించింది. పవన్ కల్యాణ్ విజయం సాధించిన పిఠాపురం నియోజకవర్గం మినహాయించి మిగిలిన ఇరవై జిల్లాల్లో కూటమి పార్టీలోని నేతలు జనసేన ఎమ్మెల్యేలకు సహకరించడం లేదు. పిఠాపురం నియోజకవర్గంలోనూ మాజీ ఎమ్మెల్యే వర్మ తన వర్గాన్ని ప్రత్యేకంగా చూస్తున్నారు. అక్కడ కూడా జనసేన, టీడీపీకి పడటం లేదు. పిఠాపురం నియోజకవర్గంలోనే ఈ పరిస్థితి ఉంటే ఇక మిగిలిన నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉంటుందన్నది ఆలోచించాలని కోరుతున్నారు. నాగబాబుతో పాటు ఇతర నేతలు అక్కడకు వెళ్లినప్పుడు టీడీపీ కార్యకర్తలు చేసే నినాదాలు ఎలా ఉంటాయో వేరే చెప్పాల్సిన పనిలేదు. ఇక తాజాగా తాడేపల్లిగూడెం జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేసిన వ్యాఖ్యలు కూడా ఇందుకు అద్దం పడుతున్నాయి. వివాదాల విషయంలో మాట్లాడాలి అంటే తాను డైరెక్ట్ గానే మాట్లాడతానని, అసలు ఇరవై ఒక్క జనసేన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం నియోజకవర్గంలో ఏం జరుగుతుందో తెలుసా? అని బొలిశెట్టి శ్రీనివాస్ చేసిన కామెంట్స్ మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయాన్ని తాకాయి. అందర్నీ ఒకచోట కూర్చోబెట్టి చర్చ పెడితే డి అప్పుడు తెలుస్తుంది తమ బాధ ఏంటో అని ఆయన అన్నారు. కలసి ఉంటే అందరికీ మంచిదని, లేదంటే.. వచ్చే ఐదేళ్లు అందరూ అడుక్కోవాల్సి వస్తుందని కూడా బొలిశెట్టి శ్రీనివాస్ చేసిన హెచ్చరికలు పరిస్థితికి అద్దం పడుతున్నాయి. కూటమి ధర్మం ప్రకారం అన్ని పార్టీలకు సమాన హక్కులు ఉండాలని కోరారు.మరొక వైపు జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాత్రం ఆగస్టు నెల నుంచి పార్టీ పటిష్టతపై దృష్టి పెడతానని తెలిపారు. పవన్ కల్యాణ్ మాత్రం కూటమిలోని మూడు పార్టీలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. అయితే చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు సమన్వయంతో పనిచేస్తే సరిపోదని, కింది స్థాయిలో సమన్వయం ఉండాలని జనసేన ఎమ్మెల్యేలు కోరుతున్నారు. నియోజకవర్గాల్లో తమ పరిస్థితిని తెలుసుకుంటే పవన్ కల్యాణ్ అలా మాట్లాడరని అంటున్నారు. మొత్తం మీద త్వరలోనే జనసేన ఎమ్మెల్యేలు పవన్ కల్యాణ్ కు తమ పరిస్థితులు వివరించి కూటమిలో పార్టీల సమన్వయానికి కృషి చేయాలని కోరేందుకు సిద్ధమయినట్లు సమాచారం.

తమ్ముడు... నిర్ణయం ఎప్పుడు

ఎమ్మెల్సీ నాగబాబుకు మంత్రి పదవిపై పవన్ కల్యాణ్ క్లారిటీ ఇచ్చారు. తానే మంత్రి పదవిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చేవిషయంపై ఇప్పటి వరకూ చర్చ అంటూ ఏమీ జరగలేదని తెలిపారు. అయితే ఒక విషయం మాత్రం పవన్ కల్యాణ్ చెప్పారు. చంద్రబాబు నాయుడు తీసుకోవాల్సిన నిర్ణయం తీసుకున్నారని, కానీ తాను మాత్రమే దీనిపై ఆలోచిస్తున్నానని చెప్పడంతో పవన్ కల్యాణ్ నిర్ణయం వల్లనే నాగబాబుకు మంత్రి పదవి ఆగిందని అనుకోవాలి. రాజకీయాల్లో ఉన్నప్పుడు కొన్నిసార్లు ఇబ్బందులు తప్పవన్నకల్యాణ్ ఆగస్టులో పదవుల విస్తరణపై తుది నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. పవన్ కల్యాణ్ తాజా వ్యాఖ్యలు వింటే నాగబాబుకు మంత్రి పదవి దక్కే అవకాశం కనిపించడం లేదు. కుటుంబంలోని వారికే పదవులు ఇస్తున్నారని, ఒకే సామాజికవర్గానికి పదవులను పంచుతున్నారన్న అపప్రధను తాను ఎదుర్కొనాల్సి వస్తుందని పవన్ కల్యాణ్ నాగబాబుకు మంత్రి పదవి విషయంలో ఆలోచిస్తున్నట్లు కనపడుతుంది. ఇప్పటికే జనసేనకు చెందిన ముగ్గురు మంత్రులుంటే అందులో ఇద్దరు కాపు సామాజికవర్గానికి చెందిన వారే. శాసనమండలిలో ఉన్న ఇద్దరు కూడా కాపు సామాజికవర్గానికి చెందిన వారే. ఇక మరో మంత్రి పదవి కూడా కాపు సామాజికవర్గానికి ఇస్తే తనపై కుల ముద్ర పడుతుందేమోనని పవన్ కల్యాణ్ భయపడుతున్నట్లు తెలిసింది.... అందుకే చంద్రబాబు నాయుడు నాగబాబుకు మంత్రి పదవి ఇస్తామని మీడియా సమావేశంలో ప్రకటించి ఇన్ని నెలలు అవుతున్నా జనసేనాని వెనక్కు తగ్గినట్లు తెలిసింది. నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చినందున పార్టీకి అదనంగా లభించే రాజకీయ ప్రయోజనం కూడా ఏమీ లేదని కూడా అంటున్నారు.

ఎందుకంటే నాగబాబు కూడా ఫుల్ టైం పొలిటీషియన్ కాదు. ఏపీలో స్థిర నివాసం ఉండరు. ఇవన్నీ ఆలోచించి ఆయనకు ఇవ్వడం కంటే మరొక వ్యక్తికి పదవి ఇస్తే పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం అవుతుందని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు కనపడుతుంది. నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చినా యాక్టివ్ గా లేకపోయినా, సరిగా పనితీరు కనపర్చకపోయినా తాను మాట పడాల్సి వస్తుందేమోనని వెనక్కు తగ్గినట్లు కనపడుతుంది. మొత్తం మీద ఏపీ కేబినెట్ లో ఖాళీగా ఉన్న ఒక్క పోస్టు వచ్చే నెలలో భర్తీ అవుతుందా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

# జిల్లాల పేర్లు మార్పుపై కేబినెట్ సబ్‌కమిటీ

విజయవాడ, జూలై 24, ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పేర్లు మార్పుపై కేబినెట్ సబ్‌కమిటీ ఏర్పాటు అయింది. సభ్యులుగా మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, అనిత, జనార్ధన్‌రెడ్డి, రామానాయుడు, నాదెండ్ల, సత్యకుమార్ ఉంటారు. ప్రజల విజ్ఞప్తులపై సమగ్ర అధ్యయనం చేసి కమిటీ నివేదిక సమర్పిస్తుంది. సబ్‌కమిటీ నివేదిక ఆధారంగా జిల్లాల మార్పుపై నిర్ణయం తీసుకుంది. ప్రాంతీయ హక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలని సబ్ కమిటీకి ప్రభుత్వం సూచించింది.జిల్లాలు, మండలాలు, గ్రామాల పేర్ల మార్పు , సరిహద్దుల సవరణలపై ప్రజల నుండి సూచనలు, విజ్ఞప్తులను కమిటీ సేకరిస్తుంది. ప్రజల అభిప్రాయాలను, చారిత్రక, సాంస్కృతిక, ప్రాంతీయ అంశాలను పరిగణనలోకి తీసుకొని సమగ్ర అధ్యయనం చేస్తుంది. అధ్యయనం ఆధారంగా సమగ్ర నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి కమిటీ సమర్పిస్తుంది. ప్రభుత్వం సూచించినట్లు, ప్రాంతీయ గుర్తింపు, సాంస్కృతిక విలువలు, చారిత్రక నేపథ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చి సిఫారసులు చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో 2022లో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం 13 జిల్లాలను 26 జిల్లాలుగా పునర్విభజన చేసింది. ఈ జిల్లాల పేర్లు, సరిహద్దులు కొన్ని వివాదాస్పదంగా మారాయి. కొన్ని జిల్లాల పేర్లు, మండలాల సరిహద్దులపై స్థానికుల నుండి అభ్యంతరాలు, సూచనలు వచ్చాయి. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, పారదర్శకంగా, చారిత్రక మరియు సాంస్కృతిక ప్రాధాన్యతలకు అనుగుణంగా జిల్లాల పేర్లు, సరిహద్దులను మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రజల నుండి సేకరించిన అభిప్రాయాలను పారదర్శకంగా పరిశీలించి, నిర్ణయాలు తీసుకోవాలని కమిటీకి సూచించారు. కమిటీ నిర్దిష్ట సమయంలో నివేదిక సమర్పించేలా చర్యలు తీసుకోనున్నారు. కమిటీ ప్రజల నుండి సేకరించిన సూచనలు, అధ్యయనాల ఆధారంగా నివేదిక సిద్ధం చేస్తుంది. ఈ నివేదిక ఆధారంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల పేర్ల మార్పు, సరిహద్దుల సవరణలపై తుది నిర్ణయం తీసుకుంటుంది. నిర్ణయం తీసుకునే ముందు, ప్రజల అభిప్రాయాలను విస్తృతంగా సేకరించడం, చర్చిస్తారు. ఈ చర్యను ప్రజాభిప్రాయాన్ని గౌరవించే దిశగా ఒక అడుగుగా భావిస్తున్నారు.

# కొలికపూడి యూ టర్న్

విజయవాడ, జూలై 24, రాజకీయాలు ఎప్పుడు ఒకే విధంగా ఉండవు. ఒకే విధంగా ఉంటే అవి రాజకీయాలు కావు.. అప్పటిదాకా పరస్పర విమర్శలు చేసుకున్న వారు కలిసిపోతారు. అప్పటిదాకా కలిసి ఉన్న నాయకులు విడిపోతారు.. అందువల్లే రాజకీయాలను ఎవరూ స్పష్టంగా అంచనా వేయలేరు. ఇలానే జరుగుతుందని చెప్పలేరు. ఇందుకు ఉదాహరణే ఇది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం గత ప్రభుత్వ తప్పులను వెలికి తీసే పనుల్లో కూటమి ప్రభుత్వం పడింది. ఇందులో భాగంగానే అక్రమాలకు పాల్పడ్డారంటూ కొంతమంది నేతలను కూటమి ప్రభుత్వం అరెస్టు చేయించింది.. అందులో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు ఒకరు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుమారుడు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగుతున్నారు. అయితే లిక్కర్ కుంభకోణంలో ఆయన ప్రధాన పాత్రధారి అని.. వేల కోట్లను వేరే వైపు మళ్ళించారని ఆరోపిస్తూ ప్రత్యేక దర్యాప్తు బృందం అభియోగాలు నమోదు చేసింది.. దీనికోసం బలమైన సాక్షాలను.. బలమైన ఆధారాలను కోర్టు ముందు ప్రవేశపెట్టింది. న్యాయమూర్తి అనుమతితో ఆయనను రిమాండ్ కు తరలించింది. ప్రస్తుతం మిధున్ రెడ్డి రాజమండ్రి జైల్లో ఉన్నారు. ఆయనను పరామర్శించడానికి తండ్రి రామచంద్ర రెడ్డి రాజమండ్రి వచ్చారు. రామచంద్ర రెడ్డి రాజమండ్రి విమానాశ్రయంలో ఉండగా ఆయనను టిడిపి ఎమ్మెల్యే కోలికపూడి శ్రీనివాసరావు కలిశారు. ఈ సందర్భంగా వారు ఇద్దరు కాసేపు మాట్లాడుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాలలో సందడి చేస్తోంది. కొలికపూడి శ్రీనివాసరావు ఏం మాట్లాడారు? దానికి రామచంద్రారెడ్డి ఏం చెప్పారు? అసలు వీరిద్దరికి మాట్లాడుకోవాల్సిన అవసరం ఏం వచ్చింది? కొలికపూడి శ్రీనివాసరావు పార్టీ మారుతున్నారా? అనే ప్రశ్నలు ప్రస్తుతం ఏపీ రాజకీయాలలో చక్కర్లు కొడుతున్నాయి.ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి కొలికపూడి శ్రీనివాసరావు వివాదాస్పద పనులు చేస్తున్నారు. వివాదాలు కు కేంద్ర బిందువుగా మారారు. దీంతో ఆయనపై టిడిపి అధిష్టానం ఆగ్రహంగా ఉన్నట్టు వార్తలు వస్తున్నాయి. గతంలో కొలికపూడి శ్రీనివాసరావు టిడిపి ఆస్థాన మీడియాలో కనిపించేవారు. ఆయన విశ్లేషకుడిగా దర్శనమిచ్చేవారు. ఎప్పుడైతే టిడిపి అధిష్టానం ఆయన మీద ఆగ్రహం గా ఉందో.. అప్పటినుంచి శ్రీనివాసరావును టిడిపి ఆస్థాన మీడియా పక్కన పెట్టింది. మరోవైపు ఆయనపై వ్యతిరేకంగా కథనాలను ప్రచురిస్తోంది. ప్రసారం కూడా చేయిస్తోంది. ఇదే నేపథ్యంలో వైసీపీకి అనుకూలంగా ఉండే మీడియా శ్రీనివాసరావుకు పాజిటివ్ వార్తలు రాస్తూ ఉండడం విశేషం. అయితే అప్పట్లోనే శ్రీనివాసరావు వ్యవహార శైలి వేరే విధంగా ఉండడంతో ఆయన తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారని వార్తలు వినిపించాయి. అయితే ఆ తర్వాత అలాంటిది ఏమీ లేదని సంకేతాలు ఇవ్వడంతో ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి శ్రీనివాసరావు నియోజకవర్గంలో అనేక వివాదాస్పద పనులకు పాల్పడ్డారు. ఒక అధికారి విషయంలో ఆయన అత్యుత్సాహాన్ని ప్రదర్శించారని ఆరోపణలు వినిపించాయి. దీనిపై అధిష్టానం ఆయన నుంచి వివరణ కోరినట్టు వార్తలు వినిపించాయి.. ఆ తర్వాత ఏం జరిగిందో తెలియదు కానీ శ్రీనివాసరావ్ విషయంలో టిడిపి అధిష్టానం కాస్త మెత్తబడినట్టు సమాచారం.. మళ్లీ ఇన్ని రోజులకు శ్రీనివాసరావు వార్తల్లో వ్యక్తిగా నిలిచారు. ఏకంగా వైసిపిలో కీలక నాయకుడిగా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిశారు. పైగా పెద్దిరెడ్డి మిధన్ రెడ్డి జైల్లో ఉండడం.. కూటమి ప్రభుత్వం రామచంద్ర రెడ్డి పై ఆగ్రహంగా ఉన్న ప్రస్తుత తరుణంలోనే కొలికపూడి శ్రీనివాసరావు ఆయనను కలవడం విశేషం.. అయితే టిడిపి అధిష్టానం ఆగ్రహంగా ఉన్న నేపథ్యంలో శ్రీనివాసరావు పార్టీ మారతారని చర్చ నడుస్తోంది. అందువల్లే రామచంద్ర రెడ్డి తో మంతనాలు జరుపుతున్నారని.. జగన్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఫ్యాన్ కండువా కప్పుకోవడం ఖాయమని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఇంతవరకు శ్రీనివాసరావు వర్గీయులు ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. కొద్దిరోజులుగా వారు మౌనంగానే ఉంటున్నారు. మరోవైపు శ్రీనివాసరావు స్థానికంగా ఉన్న టిడిపి క్యాడర్ కు దూరంగా ఉంటున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ప్రకారం చూసుకుంటే శ్రీనివాసరావు పార్టీ మారడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# విశాఖకు 20 వేలకోట్లు పెట్టుబడులు

విశాఖపట్టణం,జూలై 24,విశాఖపట్నం యువతకు పండుగలాంటి వార్త! టీసీఎస్, కాగ్నిజెంట్ బాటలో మరిన్ని దిగ్గజ సంస్థలు వైజాగ్ గడ్డపై పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడుతున్నాయి. దాదాపు రూ.20 వేల కోట్ల పెట్టుబడులతో వేలాది ఉద్యోగాలు రానున్నాయి. ఏయే సంస్థలు వస్తున్నాయి? ఎక్కడ పెట్టుబడులు పెట్టనున్నారు? యువతకు ఎలాంటి అవకాశాలు లభించనున్నాయి? విశాఖపట్నం యువతకు ఎగిరి గంతేసే వార్త. సాగర తీరం విశాఖకు మరిన్ని ప్రతిష్టాత్మక సంస్థలు తరలి రానున్నాయి. విశాఖపట్నంలో టీసీఎస్ , కాగ్నిజెంట్ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అలాగే లులు గ్రూప్ కూడా విశాఖపట్నంలో పెట్టుబడులు పెట్టనుంది. తాజాగా మరికొన్ని సంస్థలు వైజాగ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రాగా.. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఏపీ స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశంలో ఈ ప్రతిపాదనలు ఆమోదం లభించింది. రూ.20 వేల కోట్ల పెట్టుబడులకు స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదం తెలిపింది. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు మరో నాలుగు సంస్థలు ముందుకు రాగా.. ఆ ప్రతిపాదనలకు ఈ సమావేశంలో ఆమోదం లభించింది.సిఫీ, సత్వా, ఏఎన్ఎస్ఆర్, బివిఎం సంస్థలు రాష్ట్రంలో రూ.20,216 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నాయి. ఈ పెట్టుబడుల ద్వారా 50,600 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం చెప్తోంది. సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో సుమారుగా రూ. 16 వేల కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది.సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ విశాఖపట్నంలో మొదటిదశలో రూ.1,466 కోట్ల పెట్టనుండగా.. దీని ద్వారా 200 మందికి ఉపాధి లభించనుంది. ఇక రెండో దశలో రూ.15,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఈ పెట్టుబడులతో 400 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. సిఫీ టెక్నాలజీస్.. ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీకి సంబంధించి సొల్యూషన్స్, సర్వీసెస్ ప్రొవైడర్‌గా పనిచేస్తుంది. సిఫీ దశల వారీగా ఏపీలో తమ సంస్థను ఏర్పాటు చేయనుంది. ఈ ఏడాది అక్టోబర్‌లో కార్యకలాపాలు ప్రారంభిస్తుంది.మధురవాడలో సాత్వా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 1,500 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టనుంది. దీని ద్వారా 25,000 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. రెసిడెన్షియల్, కమర్షియల్ ఐటీ, ఐటీఈఎస్ పార్కులకు సంబంధించిన ప్రాజెక్టులను అభివృద్ధిలో ఈ సంస్థకు అనుభవం ఉంది. ప్రస్తుతం 8 నగరాల్లో కార్యకలాపాలు సాగిస్తోంది.

ఎండాడలో బీవీఎం ఎనర్జీ అండ్ రెసిడెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,250 కోట్ల పెట్టుబడులు పెట్టనుండగా.. దీని ద్వారా 15 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. కపిల్ గ్రూపునకు చెందిన బీవీఎం.. విశాఖపట్నంలో మినీ స్మార్ట్ టెక్ సిటీ ఏర్పాటు చేయనుంది. ఆఫీస్ స్పేస్, కోవర్కింగ్ స్పేస్, ఎంప్లాయీ రెసిడెన్సెస్ వంటివి ఈ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ మధురవాడలో వేయి కోట్లు పెట్టుబడి పెట్టనుండగా..10,000 ఉద్యోగావకాశాలు వస్తాయి. ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు.. డిజైనింగ్, ఎస్టాబ్లిషింగ్, జీసీసీ ఆపరేటింగ్‌లో అనుభవం ఉంది. ఇండియాతో సహా పోలాండ్, యూఏఈలో కూడా కార్యకలాపాలు సాగిస్తోంది.మరోవైపు కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకూ జరిగిన ఎస్ఐపీబీ సమావేశాల్లో 113 ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా రూ.5,94,454 కోట్ల విలువైన పెట్టుబడులు ఏపీకి రానున్నాయి. అలాగే 5,56,568 మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కుతాయని ప్రభుత్వం వెల్లడించింది.

# 8 మంది మంత్రులకు చెక్
## సీనియర్లుకు అవకాశం

విజయవాడ, జూలై 24, మంత్రివర్గ విస్తరణ పైగత కొద్ది రోజులుగా అనేక రకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే తాజాగా మరింత ఎక్కువయ్యాయి. మంత్రివర్గ ప్రక్షాళన ఖాయమని తెలుస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చి దాదాపు 13 నెలలు పూర్తవుతోంది. మంత్రుల పనితీరుపై ఎప్పటికప్పుడు మదింపు జరుగుతోంది. పలువురు మంత్రులను హెచ్చరిస్తూ సీఎం ఎప్పటికప్పుడు పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. అయినా సరే చాలామంది తీరులో మార్పు రావడం లేదు. ఈ తరుణంలో మంత్రివర్గ ప్రక్షాళనకు సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ఓటమి వర్గాల్లో మంత్రివర్గ విస్తరణ పై చర్చ సాగుతోంది. అయితే కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న తరుణంలో మంత్రివర్గ విస్తరణ జరుగుతుందా? మరికొంత సమయం వేచి చూస్తారా? అన్న చర్చ కూడా సాగింది. అయితే ఏపీ మంత్రివర్గ ప్రక్షాళనకు సంబంధించి ముహూర్తం ఫిక్స్ చేసినట్లు ప్రచారం ప్రారంభం అయ్యింది.ప్రస్తుతం ఏపీ మంత్రివర్గంలో 24 మంది మంత్రులు ఉన్నారు. జనసేననుంచి ముగ్గురు, బిజెపి నుంచి ఒకరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. అయితే చాలామంది మంత్రుల విషయంలో సీఎం అసంతృప్తిగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. క్యాబినెట్లో మంత్రులుగా ఉన్న పదిమంది తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన వారే. అయితే వారి ఎంపిక సమయంలోనే కీలక సూచనలు చేశారు. అత్యవసరం అయితే మంత్రివర్గ విస్తరణ చేపడతామని.. ఆ సమయంలో పదవులు వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు సీఎం చంద్రబాబు. అందుకే ఇప్పుడు ఎనిమిది మంది మంత్రులకు ఉద్వాసన పలుకుతారని తాజాగా ప్రచారం ప్రారంభం అయ్యింది.మరోవైపు మెగా బ్రదర్ నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవడం తప్పనిసరి. ఈ విషయంలో పవన్ కళ్యాణ్ నిర్ణయమే ఫైనల్. మరోవైపు ఇప్పుడున్న మంత్రి పదవికి తోడు మరో పదవి బిజెపి కి కేటాయిస్తారని ప్రచారం సాగుతోంది. ఒకవైపు మిత్రపక్షాలకు ప్రాధాన్యం పెంచుతూ.. పార్టీలో సీనియర్లను క్యాబినెట్లోకి తీసుకోవాలని చంద్రబాబు కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఆగస్టు 15లోగా ప్రక్షాళన ఉంటుందని సమాచారం. అదే జరిగితే టిడిపిలో సీనియర్లు ఎవరెవరికి మంత్రి పదవులు దక్కుతాయి? బిజెపిలో ఛాన్స్ ఎవరికి అనే చర్చ ప్రారంభం అయింది.మరోవైపు ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజును( మంత్రివర్గంలోకి తీసుకుంటారని తెలుస్తోంది. అదే జరిగితే రఘురామ కృష్ణంరాజు స్థానంలో సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిని డిప్యూటీ స్పీకర్ చేస్తారని సమాచారం. జనసేన నుంచి మంత్రిగా ఉన్న కందుల దుర్గేష్ ను తప్పించి కొణతాల రామకృష్ణకు అవకాశం ఇస్తారని తెలుస్తోంది. ఉత్తరాంధ్ర నుంచి ముగ్గురు మంత్రులను తప్పించడం ఖాయమని తెలుస్తోంది. అదే జరిగితే పల్లా శ్రీనివాస్, కొణతాల రామకృష్ణ, కళా వెంకట్రావుల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. గోదావరి జిల్లాలకు చెందిన వాసంశెట్టి సుభాష్ ను తప్పించే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం నెల్లూరు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిని తప్పించి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిని క్యాబినెట్ లోకి తీసుకుంటారని సమాచారం.రాయలసీమ నుంచి సైతం చేర్పులు మార్పులు ఉండే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. ఓ మంత్రిని తప్పించి ఆ స్థానంలో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి సోదరుడు కిషోర్ కుమార్ రెడ్డికి ఛాన్స్ ఇస్తారని ప్రచారం సాగుతోంది. ఇక కృష్ణాజిల్లా నుంచి ఒక మంత్రిపై వేటు వేస్తారని తెలుస్తోంది. అయితే సామాజిక, ప్రాంతీయ సమీకరణలకు అనుగుణంగా తుది నిర్ణయాలు జరగనున్నాయి. అన్ని సమీకరణలను ప్రామాణికంగా తీసుకుని చేర్పులు మార్పులు ఉంటాయని సమాచారం. అయితే ఒకేసారి ఎనిమిది మంది మంత్రులను తప్పించడం పెను సంచలనమే.

# అంబటి స్థానంలో మోదుగుల

గుంటూరు, జూలై 24,గుంటూరు జిల్లా వైసీపీలో కీలక మార్పులు చేయాలని అధిష్ఠానం భావిస్తోందంట.. రాజధాని ప్రాంతంలోని కీలకమైన జిల్లాలో మూడు రాజధానుల ప్రతిపాదనతో వైసీపీకి చావుదెబ్బ తగిలింది. తిరిగి జిల్లాలో తమ ఉనికి కాపాడుకోవాలంటే పార్టీలో సమూల మార్పులు చేయాలని జగన్ ఫిక్స్ అయ్యారంట. సామాజివర్గాలవారీగా తమకు కీలకమైన సామాజివర్గానికి చెందిన రెడ్డి నేతకు మళ్లీ కీలక బాధ్యతలు అప్పజెప్పే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గుంటూరు జిల్లా బాధ్యతలకు సంబంధించి జగన్ దృష్టిలో ఉంది ఎవరు? గత ఎన్నికల్లో వైసీపీకి దూరం జరిగిన రెడ్డి సామాజికవర్గం. గుంటూరు జిల్లా జిల్లాలో రాజకీయాలు ఎప్పుడు రసవత్తరంగానే సాగుతుంటాయి. ఇటు అధికారపక్షమైనా అటు ప్రతిపక్షమైనా అక్కడ చక్రం తిప్పడానికి ఏదో ఒక కీలకమైన నిర్ణయాలు తీసుకుంటూనే ఉంటాయి.. ప్రస్తుతం గుంటూరు జిల్లా వైసీపీలో కూడా కీలకమైనటు వంటి మార్పు జరగబోతుందని ప్రచారం జరుగుతోంది. వైసీపీకి అత్యంత కీలకమైనటువంటి ఓటు బ్యాంకుగా ఉన్న రెడ్డి సామాజ వర్గం మొన్నటి ఎన్నికల్లో ఆ పార్టీకి హ్యాండ్ ఇచ్చిందన్న అభిప్రాయం ఉంది. ఆ క్రమంలో సొంత సామాజికవర్గాన్ని తిరిగి దగ్గర చేసుకోవడానికి జగన్ రెడ్డి తన వర్గం నేతను మళ్లీ అత్యంత కీలకమైనటువంటి పదవిలోకి తీసుకొని రావాలని భావిస్తున్నారంట. పల్నాడు ప్రాంతంలో యాక్టివ్‌గా లేని వైసీపీ రెడ్డి వర్గం నేతలు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ముఖ్యంగా పల్నాడు జిల్లాలో రెడ్డి సామాజికవర్గం ప్రాబల్యం ఉంది. గత ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత జిల్లాలోని రెడ్డి వర్గం నేతలెవరూ యాక్టివ్‌గా లేరు. వారు అప్పుడప్పుడు జనంలోకి వస్తున్నా ఆశించిన ఆదరణ దక్కడం లేదంటున్నారు. పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా జగన్ ఏరికోరి నియమించుకున్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కేసుల ఎఫెక్ట్‌లో మాచర్లలోనే పెద్దగా కనిపించడం లేదు. దాంతో ఆ సామాజిక వర్గానికి చెందిన నేతలు వైసీపీకి దూరమయ్యే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అది దృష్టికి రావడంతో ప్రస్తుతం రెడ్డి సామాజివర్గాన్ని మళ్లీ గుంటూరు జిల్లాలో యాక్టివ్ చేయాలని జగన్ ఆలోచిస్తున్నారంట. గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఉన్న అంబటి రాంబాబు. గుంటూరు జిల్లాకు సంబంధించి ఇప్పటివరకు జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా మాజీ మంత్రి, కాపు సామాజిక వర్గానికి చెందిన అంబటి రాంబాబు కొనసాగుతున్నారు. ఆయనకి జగన్ ఇటీవలే గుంటూరు వెస్ట్ నియోజవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో పరాజయం పాలై గుంటూరు జిల్లాకు వచ్చిన అంబటి కూడా గుంటూరు వెస్ట్ బాధ్యతలు ఆశించారు. దాంతో ప్రస్తుతానికి గుంటూరు జిల్లాలో రెడ్డి సామాజి వర్గాన్ని యాక్టివ్ చేయాలంటే జిల్లా అధ్యక్షుడ్ని మార్పు చేయడం ఒక్కటే మార్గమని జగన్ భావిస్తున్నారంట. మోదుగుల వేణుగోపాల్‌రెడ్డికి జిల్లా పార్టీ పగ్గాలు? రెడ్డి సామాజిక వర్గానికి గుంటూరు జిల్లా ఇన్చార్జి పదవి కట్టబెట్టే ఆలోచనలో భాగంగా గుంటూరు జిల్లాలో కీలక నేతగా ఉన్న మోదుగుల వేణుగోపాల్ రెడ్డికి పగ్గాలు ఇవ్వాలని భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి. మోదుగుల వేణుగోపాల్ రెడ్డికి గత కొంతకాలంగా ఎలాంటి పదవులు లేకపోవడంతో కొంత ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయంటున్నారు. ఆయన నరసరావుపేట పార్లమెంటు ఇంచార్జిగా వెళ్తారు అనే ప్రచారం జరిగింది .ఆ తర్వాత సత్తెనపల్లి బాధ్యతలు మోదుగులకు అప్పచెప్తారన్న టాక్ నడిచింది. అసంత?ప్తితో ఉన్న మోదుగుల వర్గం. అయితే వైసీపీ అధిష్టానం ఇంతవరకు మోదుగులు వేణుగోపాల్‌రెడ్డికి ఏ బాధ్యతలు కట్టబెట్టలేదు. గుంటూరు జిల్లాలో పార్టీ కార్యక్రమాలకు సంబంధించి అత్యంత కీలకంగా వ్యవహరిస్తున్న మోదుగుల వేణుగోపాల్ రెడ్డికి జిల్లాలో ఎలాంటి పదవి లేకపోవటంపై ఆయన వర్గం కూడా కొంత అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.. ఆ అసంతృప్తిని పోగొట్టడంతో పాటు గుంటూరు జిల్లాలో పార్టీని మరింత దూకుడుగా ముందుకు తీసుకెళ్లడానికి మోదుగులకు జిల్లా ఇన్చార్జ్ బాధ్యతలు కట్టబెట్టే ఆలోచన చేస్తున్నారంట. వైసీపీకి అత్యంత కీలకమైన రెడ్డి సామాజిక వర్గానికి గుంటూరు జిల్లా ఇన్చార్జి పదవి ఇస్తే తిరిగి ఆ వర్గం పార్టీలో యాక్టివ్ అవుతుందని పార్టీ పెద్దలు లెక్కలు వేసుకుంటున్నారంట.

# తిరుమలలో దర్శన కష్టాలు

తిరుమల, జూలై 24, తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వేసవి సెలవుల అనంతరం కూడా అదే పరిస్థితి కనిపిస్తోంది. సోమవారం నాడు 77,481 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అందులో 30,612 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా రూ.3.96 కోట్ల ఆదాయం సమకూరింది. ఆలయ ప్రాంగణంలోని అన్ని కంపార్ట్మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్ లేని సర్వదర్శనం భక్తులకు స్వామివారి దర్శనానికి 18 గంటల నుంచి 20 గంటల వరకు సమయం పట్టింది. కంపార్ట్మెంట్లు, క్యూలైన్లలో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది, శ్రీవారి సేవకులు అన్నప్రసాదం, అల్పాహారం, పాలు, మంచినీరు పంపిణీ చేశారు.దర్శనానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించాలని టిటిడినిర్ణయించింది. ముఖ్యంగా టోకెన్ల జారీ ప్రక్రియను మరింత సులభతరం చేయాలని భావించింది. త్వరితగతిన శ్రీవారి దర్శన టికెట్లు దారి చేయడానికి వీలుగా తిరుమలలో కొత్తగా దర్శనం టికెట్ల కేంద్రం ఏర్పాటు చేసింది. దీని నిర్మాణం కోసం టీటీడీ 60 లక్షల రూపాయలను ఖర్చు చేసింది. తిరుమల అన్నమయ్య భవనం ఎదురుగా నూతన శ్రీవాణి దర్శన టికెట్ల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు దీనిని ప్రారంభించారు. భక్తుల కోసం ఈ కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పుకొచ్చారు.మరోవైపు తిరుపతిలో స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లు ఉన్నవారికి.. సిఫారసు లేఖలతో గదులు ఇవ్వడం ఇకపై కుదరదు. టీటీడీ ఈ విధానాన్ని రద్దు చేసింది. ఈ స్లాటెడ్ సర్వదర్శనం టోకెన్లకు సంబంధించి భక్తులు తిరుపతిలోని విష్ణు నివాసం, శ్రీనివాసం, భూదేవి కాంప్లెక్స్ లలో పొందుతారు. వీరు నేరుగా దర్శనానికి వెళ్లాల్సి ఉంటుంది. అయితే చాలామంది సిఫారసు లేఖలతో గదులు పొందుతున్నారు. ఇది మిగతా భక్తులకు ఇబ్బందికరంగా మారుతోంది. అందుకే టీటీడీ ఈ నిర్ణయం తీసుకుంది. తిరుమల శ్రీవారి దర్శనం కోసం 300 రూపాయల టికెట్లు ఉన్న సుదూర ప్రాంత భక్తులకు మాత్రమే సిఫారసు లేఖలపై గదులు ఇస్తారు. అయితే శ్రీవాణి టిక్కెట్లు పొందిన భక్తులు రెండు మూడు గదులు తీసుకుంటున్నారు అన్న ఫిర్యాదులు ఉన్నాయి. అందుకే ఇప్పుడు కుటుంబ సభ్యుల సంఖ్యను బట్టి మాత్రమే గదులు కేటాయించనున్నారు.

# ఆంధ్రాలో అమ్మలకే... 1500

ఏలూరు, జూలై 24, న్నికల హామీలపై దృష్టి పెట్టింది కూటమి ప్రభుత్వం. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్కో హామీని అమలు చేయడం ప్రారంభించింది. అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్ మొత్తాన్ని నాలుగు వేల రూపాయలకు పెంచింది. అటు తరువాత అన్న క్యాంటీన్లను తెరిచింది. గత ఏడాది దీపావళి నాడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీని ప్రారంభించింది. అయితే ఆ మూడు చేసినా ప్రజల్లో సంతృప్తి కనిపించలేదు.

ఆ మూడు హామీలు సూపర్ సిక్స్ పథకంలో ఉన్నవే. అయితే ఈ ఏడాది తల్లికి వందనం పథకం అమలు చేసింది. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి పథకాన్ని వర్తింపజేసింది. అన్నదాత సుఖీభవ అమలు చేసేందుకు కసరత్తు పూర్తి చేసింది. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభించనుంది. అయితే ఇలా మొత్తం పథకాలు అమలవుతున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం పై ఆర్థిక భారం పడుతోంది. అదే సమయంలో విపక్షాలు ఈ పథకాల్లో ఉన్న లోపాలను ఎత్తిచూపుతున్నారు. మిగతా పథకాల మాట ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు పథకాలు అమలు చేసి ఆర్థికంగా ఇబ్బందులు పడుతుంటే.. ఈ సరికొత్త డిమాండ్లపై రుసరుసలాడుతున్నారు ఏపీ మంత్రులు. తాజాగా వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కీలకమైన ఓ పథకం విషయంలో నోరు జారారు.టిడిపి కూటమి అధికారంలోకి వస్తే ఇంట్లో 18 సంవత్సరాలు దాటిన మహిళలకు నెలకు 1500 రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాల్లో ప్రధానమైనదిగా చెప్పుకొచ్చారు. ఆడబిడ్డ నిధి పథకం కింద ఈ సాయాన్ని ఏడాదికి 18 వేల రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చారు. అప్పట్లో వైసిపి ప్రభుత్వం మహిళలకు ఏడాదికి 18 వేల రూపాయలు అందించిన సంగతి తెలిసిందే. దానికి పూర్తిగా టిడిపి ఎన్నికల్లో ఇంట్లో ఎంత మంది మహిళలు ఉంటే అంతమందికి ఈ పథకం వర్తింప చేస్తామని హామీ ఇచ్చింది. ఇప్పుడు ఆ హామీని అమలు చేయాలన్న డిమాండ్ వినిపిస్తోంది. అయితే దీనిపై తాజాగా స్పందించారు ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. ఈ పథకాన్ని అమలు చేయాలంటే ఏపీ ని అమ్మాల్సి ఉంటుందని అన్నారు. ఓ బహిరంగ సభలో ఈ ప్రకటన చేయడంతో అక్కడ ఉన్న వారు షాక్ కు గురయ్యారు. అయితే ఇంతలోనే చేరుకున్న ఆయన ఒక్కసారిగా నవ్వేయడంతో అక్కడ నవ్వులు విరిసాయి.అయితే ఆడబిడ్డ నిధి పథకానికి సంబంధించి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు ఇటీవల ప్రకటించారు.

పేదరిక నిర్మూలన కోసం పి4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అత్యంత నిరుపేద కుటుంబాలను పైకి తేవాలన్న ఉద్దేశంతో ఈ పథకాన్ని అమలు చేశారు. ఆర్థికంగా ఉన్నవారు.. నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని ఈ పథకం ముఖ్య ఉద్దేశం. అయితే ఆ పథకంలో ఈ ఆడబిడ్డ నిధి పథకాన్ని విలీనం చేసి అమలు చేస్తామని చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చారు. అంటే మార్గదర్శకుల రూపంలో ఉన్నతశ్రేణి వర్గాల నుంచి సాయం తీసుకుని.. నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలన్నదే దీని ప్లాన్. అయితే ఇలా దత్తత తీసుకున్న నిరుపేదల కుటుంబాల్లో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఆ నిధుల సర్దుబాటుకు నిర్ణయించారు. అయితే రాష్ట్ర క్యాబినెట్ లోని ఓ మంత్రి ఇలా పథకం అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మాలని అనడం మాత్రం విస్తు గొలుపుతోంది. అటువంటిప్పుడు హామీ ఎందుకు ఇవ్వాలన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.

# ఇప్పటికీ వైకాపా దే పెత్తనం

నూజివీడు దత్తత గ్రామం ముక్కొళ్ళుపాడు లో మాజీ ఐయేఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు పర్యటించారు. గ్రామంలో వైసీపీ గుండాలు చేస్తున్న అరాచకాలపై ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ వైసిపి గుండాలు చేస్తున్న అరాచకాలను అరికట్టలేరా అని నిలదీసారు. ముక్కొళ్ళుపాడు గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా డ్వాక్రా మహిళా సంఘాల బుక్ కీపర్ ను తొలగించేందుకు గ్రామ ఉపసర్పంచ్ కలగర శివసాయి ప్రయత్నించాడని ఆరోపించారు. టిడిపి కార్యకర్తలు, నాయకులు, మహిళలపై దాడులకు తెగపడుతున్న శివ సాయిపై నూజివీడు రూరల్, పట్టణ పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు చేసినప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోలేదు. గత ప్రభుత్వంలో అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతో మదమెక్కి గ్రామంలో రాజకీయాలు చేస్తున్నారు. బుక్ కీపర్ పదవికి రాజీనామా చేయకపోతే పద్మ అనే మహిళను చంపేస్తామని బెదిరించడంతోపాటు దాడిచేసి చెయ్యి విరగొట్టారు. డ్వాక్రా మహిళా సంఘాలను ఆటో ఎక్కించుకున్నాడన్న కారణంగా ఆటో డ్రైవర్ పై దాడి చేస్తే, ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. వైసీపీ నుండి టిడిపిలోకి మారి మళ్లీ వాళ్లే పెత్తనం చెలాయిస్తున్నారు. వైసిపి గుండాలు చేస్తున్న అరాచకాలు మంత్రి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి వెళుతుందని భావిస్తున్నాను. వైసిపి గుండాలు చేస్తున్న అరాచకాలను పోలీసులు అరికట్టకపోతే, గ్రామస్తులే తగిన గుణపాఠం చెప్పవలసివస్తుందని

# అరెస్ట్ కు కూత దూరంలో మంత్రులు

విజయవాడ, జూలై 24, వైసీపీ నేతలు ఒక్కొక్కరు జైలు పాలు అవుతున్నారు. వారు వీరు అన్న తేడా లేకుండా అందరి చుట్టూ ఉచ్చు బిగించి మరి లోపల వేయిస్తోంది కూటమి ప్రభుత్వం. తాజాగా జాబితాలో మాజీ మంత్రుల పేర్లు ఉన్నాయి. ప్రముఖంగా ఆర్కే రోజాతో పాటు అనిల్ కుమార్ యాదవ్ పేరు వినిపిస్తోంది. ఈ ఇద్దరు నేతలు వైయస్సార్సీపి హయాంలో ప్రత్యర్థుల విషయంలో దారుణంగా వ్యవహరించారు. అయితే ఇప్పటికే మద్యం కుంభకోణం కేసులో ఓ 12 మంది అరెస్టు అయ్యారు. ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అరెస్ట్ తో సంచలనంగా మారింది. మరోవైపు జగన్మోహన్ రెడ్డి పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. అయితే అంతకంటే ముందే మాజీ మంత్రులు ఆర్కే రోజా తో పాటు అనిల్ కుమార్ యాదవ్ను అరెస్టు చేస్తారని పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. మంత్రులుగా ఉండే సమయంలో భారీ అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలు వీరిపై ఉన్నాయి. వాటిని బయటకు తీసి ఇద్దరినీ అరెస్ట్ చేస్తారని తెలుస్తోంది. మిధున్ రెడ్డి తర్వాత అరెస్టు ఈ ఇద్దరిదేనని పెద్ద ఎత్తున ప్రచారం మాత్రం జరుగుతోంది.ఇప్పటికే నెల్లూరు జిల్లాకు చెందిన మాజీమంత్రి గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. క్వార్జ్ కుంభకోణానికి సంబంధించి ఆయనను అరెస్టు చేశారు. అదే కేసులో శ్రీకాంత్ రెడ్డి అనే వ్యక్తి సైతం అరెస్టయ్యారు. అయితే విచారణ సందర్భంగా ఆయన ఆసక్తికర విషయాలను వెల్లడించినట్లు తెలుస్తోంది. నెల్లూరులోని ప్రధాన ప్రాంతాల్లో వేలకోట్ల రూపాయలకు సంబంధించి భూములు కొనుగోలు చేసినట్లు.. అందులో అక్రమ మైనింగ్ పాల్పడినట్లు.. ఇందులో గోవర్ధన్ రెడ్డి తో పాటు అనిల్ కుమార్ యాదవ్ కి కూడా సంబంధం ఉందని విచారణలో ఆయన వెల్లడించినట్లు తెలుస్తోంది. దీంతో అనిల్ కుమార్ యాదవ్ అరెస్ట్ కు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఎప్పటికీ ఈ కుంభకోణానికి సంబంధించి పలుమార్లు అనిల్ కుమార్ యాదవ్ నెల్లూరు వచ్చి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇది కక్షపూరిత చర్యగా అభివర్ణిస్తూ.. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పై విమర్శలు చేశారు. అయితే తాజాగా శ్రీకాంత్ రెడ్డి ఇచ్చిన సమాచారంతో అనిల్ కుమార్ యాదవ్ పై చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం అనిల్ కుమార్ యాదవ్ ఏపీకి అందుబాటులో ఉండడం చాలా తక్కువ. నెల్లూరు సిటీ ఎమ్మెల్యే గా ఉండగా ఆయనకు మంత్రి పదవి లభించింది. మొన్నటి ఎన్నికల్లో వ్యతిరేకత ఉందని చెప్పి ఆయనను నరసరావుపేట ఎంపీ సీటుకు పంపించారు. అక్కడ టిడిపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు చేతిలో ఓడిపోయారు అనిల్ కుమార్ యాదవ్. అయితే ఓడిపోయిన నాటి నుంచి ఎక్కడా కనిపించడం లేదు. నరసరావుపేట వైపు చూడడం లేదు. అలాగని నెల్లూరు సిటీ బాధ్యతలను వేరే నేతకు అప్పగించారు జగన్మోహన్ రెడ్డి. ఈ తరుణంలో ఇతర రాష్ట్రాల్లో సొంత వ్యాపారాల్లో బిజీగా ఉన్నారు అనిల్ కుమార్ యాదవ్. ఇటువంటి తరుణంలో నెల్లూరు మైనింగ్ కుంభకోణంలో ఆయన పేరు బయటకు వచ్చింది. దీంతో అరెస్టుకు అంతా రంగం సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.మరోవైపు మాజీ మంత్రి రోజా అరెస్టు తప్పదని తెగ ప్రచారం నడుస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో ఆమె క్రీడల శాఖ మంత్రిగా ఉండేవారు. ఆడుదాం ఆంధ్ర తో పాటు సీఎం కప్ పోటీల్లో భారీగా అవినీతి జరిగిందని ఆరోపణలు వినిపించాయి. దీనిపై సీనియర్ క్రీడాకారులతో పాటు క్రీడా సంఘాల ప్రతినిధులు కూడా ఫిర్యాదులు చేశారు. దీంతో అన్ని జిల్లాల నుంచి సమాచారం సేకరించింది ఏపీ ప్రభుత్వం. ఇందులో 100 కోట్ల రూపాయల వరకు అవినీతి జరిగిందని గుర్తించింది. దీనిని బాధ్యులు చేస్తూ అప్పటి మంత్రి రోజాతో పాటు ఒలింపిక్ సంఘ అధ్యక్షుడు ధర్మాన కృష్ణ దాస్ పై కేసు నమోదు చేసేందుకు సిద్ధపడుతోంది. ఈ కేసులో రోజా అరెస్టు తప్పదని తెలుస్తోంది. ఈ ఇద్దరు మాజీ మంత్రుల అరెస్టుతో వైసీపీలో ఒక రకమైన చేంజ్ కనిపించే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# కల్లలవుతున్న డాలర్ డ్రీమ్స్

హైదరాబాద్, జూలై 24, డాలర్ డ్రీమ్ ఎంతో మంది భారతీయులను అమెరికా బాట పట్టించింది. లక్షల మంది ప్రస్తుతం అమెరికాలో ఉన్నత చదువులు చదివి అక్కడే ఉద్యోగాలు చేస్తున్నారు. ఆరు నెలల క్రితం వరకు వీరి జీవితం సాఫీగా సాగిపోతూ వచ్చింది. కానీ, డొనాల్డ్ ట్రంప్ ఎప్పుడైతే అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి పగ్గాలు చేపట్టారో.. మరుక్షణం నుంచి అమెరికాలో ఉంటున్న భారతీయులతోపాటు విదేశీయులకు ఇబ్బందులు మొదలయ్యాయి. అక్రమంగా ఉంటున్నారని వేల మందిని గుర్తించి స్వదేశాలకు పంపించింది. వీసాలపై ఆంక్షలు పెట్టింది. సోషల్ మీడియాపై ఆంక్షలు విధించింది. పాలస్తీనాకు మద్దతు తెలిపేవారి వీసాలు రద్దు చేసింది. మొత్తంగా ట్రంప్ రాక.. అమెరికాలోని విదేశీయుల డాలర్ కలను చెరిపేస్తోంది. తాజాగా హెచ్?1బీ వీసాల ఎక్స్టెన్షన్ కోసం కూడా పడరాని పాట్లు పడుతున్నారు.యూఎస్సీఐఎస్ నిబంధనల ప్రకారం.. 240 రోజుల తర్వాత హెచ్?1బీ వీసా అనుమతి ఆగిపోతుంది. ఇది కార్మికులను ఆర్థిక, మానసిక ఒత్తిడిలోకి నెట్టింది.హెచ్?1బీ వీసా గరిష్టంగా ఆరేళ్లు చెల్లుబాటవుతు8ంది. అయితే పీఈఆర్ఎం అప్లికేషన్ ఏడాదిగా పెండింగ్లో ఉంటే ఆ ఉద్యోగులు ఎక్స్టెన్షన్కు అర్హులవుతారు. కానీ ఎక్స్టెన్షన్ దరఖాస్తు సమర్పించిన తర్వాత 240 రోజుల తర్వాత యూఎస్సీఐఎస్ నిబంధనల ప్రకారం.. పని చేయడం ఆపేయాలి. అయితే దేశంలో ఉండొచ్చు. ఈ నిబంధన కార్మికులకు ఇబ్బందిగా మారుతోంది. ఆర్థిక ఇబ్బందులు మొదలవుతున్నాయి. రెన్యూవల్లో జాప్యం, స్పష్టత లేకపోవడం ఖాళీగా ఉండేని పరిస్థితి తీసుకొస్తుంది. ఆదాయం లేక నష్టపోవడమే కాకుండా మానసిక ఒత్తిడితో పోరాడుతున్నారు. అమెరికాలో స్థిరపడి, పన్నులు చెల్లిస్తూ, చట్టాలను పాటిస్తూ జీవనం సాగిస్తున్నప్పటికీ ఖాళీగా ఉండడం కెరీర్ను స్తంభింపజేస్తుంది.వీసా రెన్యువల్కు అనుమతి పొంది 365 రోజులు దాటిన తర్వాత ఐ?140 దరఖాస్తు కార్మికులు ప్రీమియం ప్రాసెసింగ్ ద్వారా వేగంగా ఎక్స్టెన్షన్ పొందే అవకాశం ఉంటుంది. కానీ, ఈ సమయంలోనూ పనిలేకుండా ఉండాల్సిందే. ఇది ఆర్థికంగా ప్రీమియం ప్రాసెసింగ్ అందుబాటులోకి వచ్చే వరకు ఎటువంటి ఉపశమనం లేదు. ప్రయాణం చేయవద్దు, పని చేయవద్దు, ఎటువంటి రిస్క్ తీసుకోవద్దు. గ్రేస్ పీరియడ్ లేకపోవడం కార్మికులను మరింత ఇబ్బందుల్లోకి నెట్టివేస్తోంది.

# లిక్కర్ కేసులో నిందితులకు ఈడీ నోటీసులు

హైదరాబాద్, జూలై 24, ఏపీ లిక్కర్ స్కాం కేసులో విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికే ఎంపీ మిథున్ రెడ్డి సహా 12 మందిని అరెస్ట్ చేసిన సిట్ విచారణ జరుపుతోంది. తాజాగా శర్వాణీ డిస్టిల్లరీస్ డైరెక్టర్ చంద్రారెడ్డికి ఈడీ నోటీసులు జారీచేసింది. ఈనెల 28వ తేదీన ఈడీ ఎదుట విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. లిక్కర్ స్కాం కేసులో ఖఓఒం చట్టం కింద ఇప్పటికే కేసు నమోదు చేసింది ఈడీ. లిక్కర్ స్కాంలో కొల్లగొట్టిన డబ్బుతో విదేశాల్లో పెట్టుబడులు పెట్టారని ఆరోపణలున్నాయి.2019-2024 మధ్య శర్వాణి అల్కా బ్రూ ప్రైవేట్ లిమిటెడ్ కు మద్యం సరఫరా చేసిందనీ, 894 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించిందని సిట్ మొన్నీమధ్య తన చార్జిషీట్లో తెలిపింది. ఆంధ్రా గోల్డ్ విస్కీ, ఓల్డ్ అడ్మిరల్ బ్రాండీ, అరిస్టోక్రాట్ ప్రీమియమ్ విస్కీ బ్రాండ్ల పేరుతో మద్యం ఉత్పత్తి చేసిందని సిట్ తెలిపింది. ఈ సంస్థ మద్యం సిండికేట్కు 133 కోట్ల రూపాయల ముడుపులు ఇచ్చిందని సిట్ ఆరోపించింది. ఈ నేపథ్యంలో శర్వాణి సంస్థ డైరెక్టర్ చంద్రరెడ్డి ఈఢీ నోటీసులు ఇచ్చింది.ఇదిలా ఉంటే లిక్కర్ స్కాం కేసులో నిందితులపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసింది సిట్. విదేశాలకు పారిపోయిన వారిని ఏపీకి రప్పించేందుకు చర్యలు చేపట్టింది. అవసరమైతే ఇంటర్పోల్ సహకారం తీసుకునే యోచనలో ఉంది సిట్. కేసులో కీలకమైన 12 మంది అరెస్టు అయ్యారు.

మిగతా 9 మంది విదేశాలకు పరారైనట్లు సిట్ గుర్తించింది. కేసు నమోదుతో 9 మంది కీలక నిందితులు విదేశాలకు పరారయ్యారు. లిక్కర్ స్కాంలో కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసిన ప్రైవేట్ వసూళ్ల నెట్వర్క్లో 9 మంది కీలక నిందితులుగా ఛార్జ్షీట్లో పేర్కొంది సిట్

## వామ్మో... బెంగళూరు..

## 4 బీహెచ్కే రెంట్ 2.3 లక్షలు, అడ్వాన్స్ 23 లక్షలట....

బెంగళూరు, జూలై 24,ఐటి ఉద్యోగం ఎక్కడ వచ్చినా చెయ్. చివరికి పాకిస్తాన్లో వచ్చిన చేసేయ్. పొరపాటున కూడా బెంగళూరులో వస్తే మాత్రం చేయకు. తక్కువలో తక్కువ ప్యాకేజీ కోటి వరకు ఉంటేనే ఓకే. అంతకంటే తక్కువ ఉంటే మాత్రంఆస్తులు అమ్ముకోవాల్సిందే. అక్కడి అద్దెలు హద్దులు దాటిపోయాయి. న్యూయార్క్ పనికిరాదు. సింగపూర్ లెక్కలోకి రాదు. దుబాయ్ పరిశీలనలోకి రాదు.

లండన్ కూడా ఈ జాబితాలో నిలబడదు" సరిగ్గా మూడు సంవత్సరాల క్రితం సోషల్ మీడియాను ఊపేసిన పోస్ట్ ఇది. ఇప్పుడు ఆ పోస్టును మళ్ళీ రీ పోస్ట్ చేయాలి. అంతేకాదు న్యూయార్కు, సింగపూర్, దుబాయ్, లండన్ కాకుండా ఖరీదైన నగరాల పేర్లను ఇందులో చేర్చాలి.

ఎందుకంటే బెంగళూరులో అలా ఉంది పరిస్థితి.బెంగళూరు దేశ ఐటి రాజధానిగా పేరుపొందింది. ఎప్పుడైతే ఐటి పరిశ్రమలు ఇక్కడికి వచ్చాయో.. బెంగళూరు రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఆకాశాన్ని తాకే భవంతులు నిర్మితమయ్యాయి. విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీలు లెక్కకు మిక్కిలిగా ఏర్పాటయ్యాయి. ఇక లివింగ్ హాస్టల్స్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇంతటి స్థాయిలో అభివృద్ధి చెందిన బెంగళూరు.. ఇంటి అద్దెల విషయంలోనూ ప్రపంచ దేశాలతో పోటీపడుతోంది. కొన్ని సందర్భాల్లో ఆదేశాలను కూడా వెనక్కి నడుతోంది. చదువుతుంటే ఆశ్చర్యంగా అనిపించినప్పటికీ.. ఇది ముమ్మాటికి నిజం.. ఎందుకంటే బెంగళూరులో ఇంటి అద్దెలు తారస్థాయిని దాటిపోయాయి. అంతకుమించి అనే రేంజ్ ను కూడా అధిగమించాయి. ఐటీ పరిశ్రమలో జీతాలు ఎక్కువగా ఉండడం.. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఇక్కడ స్థిరపడటం.. పైగా అత్యాధునిక సదుపాయాలు ఉండడంతో చాలామంది గృహ యజమానులు అద్దెలను అమాంతం పెంచారు. తాజాగా ఓ ఐటీ ఉద్యోగి సామాజిక మాధ్యమాలలో చేసిన ఒక పోస్ట్ బెంగళూరులో ఉన్న వాస్తవ పరిస్థితిని అర్థం పడుతుంది.

ఆ ఐటీ ఉద్యోగి సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేసిన సమాచారం ప్రకారం.."బెంగళూరులో ఇంటి యజమానులు అత్యంత దురాశపరులు. వారి స్వార్థానికి హద్దు అనేది లేకుండా పోతోంది. ముఖ్యంగా ఇంటి అద్దెలను విపరీతంగా పెంచారు. ఐటీ ఉద్యోగులు అందులో ఉండడం కష్టంగా మారుతోంది. నేటి కాలంలో ఉద్యోగాలు కోల్పోయి.. చాలామంది ఇబ్బంది పడుతున్నప్పటికీ గృహ యజమానులు మాత్రం తమ అత్యాశను వదులుకోవడం లేదు. పైగా ఇంటి రెంట్లు ఘోరంగా పెంచుతున్నారు. కొన్ని సందర్భాల్లో అయితే ఇంటి అద్దెలు చెల్లించడం కంటే అపార్ట్మెంట్లు పెట్టుకోవడం నయం అనిపిస్తోంది. తాజాగా బెంగళూరులో ఓ ప్రాంతంలో 4 బీహెచ్కే రెంట్ నెలకు 2.3 లక్షలు అడిగారు. అదే కాదు సెక్యూరిటీ డిపాజిట్ కింద 23 లక్షలు చెల్లించాలని అన్నారు. 2.3 లక్షల రెంట్ చాలా ఎక్కువ. పైగా సెక్యూరిటీ డిపాజిట్ కింద 23 లక్షలు అడగడం నిజంగా హాస్యాస్పదం. ఇది గృహ యజమానుల దురాశకు అద్దంపడుతోంది. ఈ స్థాయిలో అద్దెలు ఎక్కడా ఉండవు. ఇంతటి అధ్యక్షులు చెల్లించి ఎలా బతకాలి. తక్కువలో తక్కువ రెండు కోట్ల ప్యాకేజీ ఉంటే తప్ప బెంగళూరులో బతకడం కష్టం. సింగపూర్, న్యూయార్క్, లండన్, దుబాయ్ ప్రాంతాలలో కూడా ఈ స్థాయిలో అద్దెలు ఉండవని" ఆ వ్యక్తి ఆ సామాజిక మాధ్యమంలో వ్యాఖ్యానించడం విశేషం. ఆ వ్యక్తి చేసిన పోస్ట్ ఇప్పుడు సామాజిక మాధ్యమాలలో సంచలనం సృష్టిస్తోంది. అంతేకాదు బెంగళూరులో ఉన్న పరిస్థితికి అద్దం పడుతోంది. సోషల్ మీడియాలో రకరకాల విమర్శలు వస్తున్నప్పటికీ.. రకరకాల వ్యాఖ్యానాలు వినిపిస్తున్నప్పటికీ బెంగళూరులో ఉన్న గృహ యజమానులు ఏమాత్రం తగ్గడం లేదు.

# రాజాసింగ్ రిటర్న్



హైదరాబాద్ జూలై 24,గోషా మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాపై పార్టీ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలిసింది. ఇందుకు కారణం రాజాసింగ్ కూడా కూడా వెనక్కుతగ్గడమే కారణమని సమాచారం. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేశారు. దీంతో పార్టీ కేంద్ర నాయకత్వం ఈ నెల 11వ తేదీన రాజీనామాను ఆమోదిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. అయితే తర్వాత రాజాసింగ్ మాత్రం తాను ఏ పార్టీలో చేరనని, తాను మోదీ, అమిత్ షాలకు వీర విధేయుడినని ప్రకటించుకున్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయమన్నా తాను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నానని రాజాసింగ్ తెలిపారు. అదే సమయంలో గోషామహల్ బీజేపీకి అడ్డా అని, ఇక్కడ ఎవరు పోటీ చేసినా విజయం ఖాయమని ఆయన అన్నారు.మరొక వైపు రాజాసింగ్ రాజీనామాను ఆమోదించిన నాయకత్వం ఆయన ఎమ్మెల్యే పదవి విషయంలో మాత్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. సహజంగా పార్టీకి రాజీనామా ఆమోదించిన తర్వాత పార్టీ నాయకత్వం తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ కు ఈ విషయాన్ని తెలియజేయాల్సి ఉంటుంది. పార్టీ బీఫారం పై పోటీ చేసి గెలుపొందిన రాజాసింగ్ ను స్పీకర్ ఎమ్మెల్యేగా అనర్హత వేటు వేసే అవకాశముంటుంది. కానీ బీజేపీ నాయకత్వం మాత్రం రాజీనామాను ఆమోదించి దాదాపు పన్నెండు రోజులవుతున్నా స్పీకర్ కు లేఖ రాయకపోవడంతో తిరిగి రాజీనామాపై ఆలోచన చేస్తుందని చెబుతున్నారు. రాజాసింగ్ మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు పక్కా హిందుత్వ వాదిగా ముద్రపడటంతో ఆయనను బయటకు పంపించే ప్రయత్నాన్ని విరమించకుందని చెబుతున్నారు.దీనికి తోడు రాజాసింగ్ కూడా బీజేపీ తన రాజీనామా ఆమోదించిన తర్వాత చాలా తగ్గినట్లు కనిపిస్తుంది. రాజీనామా ఆమోదించిన తర్వాత ఎలాంటి పార్టీ వ్యతిరేక వ్యాఖ్యలు చేయకపోవడంతో పాటు తాను మోదీ, షాలకు విధేయుడినని ప్రకటించుకోవడం కూడా మళ్లీ బీజేపీలో కొనసాగేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు అర్థమవుతుంది. దీనికి తోడు తాజాగా నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ చేసిన కామెంట్స్ కూడా ఇందుకు ఊతమిస్తున్నాయి.రాజా భాయ్ ఎక్కడున్నా గౌరవిస్తామని అరవింద్ అన్నారు. ఆయన సస్పెండ్ కాలేదు పార్టీకి రాజీనామా మాత్రమే చేశారన్న అరవింద్, పార్టీ సభ్యత్వం కోసం మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వం తీసుకోవచ్చని కూడా తెలిపారు. కొన్ని విషయాల్లో మనస్తాపం చెంది రాజా భాయ్ రాజీనామా చేశారని ధర్మపురి అరవింద్ అనడం కూడా రాజాభాయ్ రిటర్న్ అవుతారన్న టాక్ వినిపిస్తుంది.

# మెదక్ జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీలు



**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 24(ప్రజాబలం)**మెదక్ జిల్లా:వెల్దుర్తి/గురువారం వెల్దుర్తి మండలం కేంద్రంలోని కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఫెర్టిలైజర్ షాపును కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా జిల్లా పరిషత్ పాఠశాలను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నల రూపంలో అడిగి తెలుసుకున్నారు సంతృప్తి వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో పదవ తరగతి విద్యార్థులను సబ్జెక్టు వారీగా సామర్థ్యాలను అడిగి తెలుసుకుని అన్ని సబ్జెక్ట్ లలో ముందంజలో ఉండాలని సూచించారు,ప్రభుత్వం పాఠశాలల విద్యార్థులకు అనేక సౌకర్యాలు%ఎ%కల్పిస్తుందని,విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు,ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తుందని విద్యార్థులు ఎవరు కూడా డ్రాప్ అవుట్ కాకుండా పాఠశాలకు పంపించి ఉపాధ్యాయులకు సహకరించాలని నేటి బాలలే రేపటి పౌరులు సమాజ నిర్మాతలుగా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు,విద్యార్థుల పఠనా సామర్థ్యం,ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు,విద్యార్థుల కు ప్రత్యేక తరగతులు నిర్వహించి ముందంజలో ఉండేలా ప్రోత్సహించాలని అన్నారు,వెల్దుర్తి మండలంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఎరువుల గోడౌను కలెక్టర్ పరిశీలించారు,మండల వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులతో ముఖాముఖి చేయడం జరుగుతుందని జిల్లాలో ఎక్కడా కూడా ఎరువులు కొరతలేదని, ధరలు పట్టిక పరిశీలించారు,ఆధార్ నమోదు చేయాలని,విధిగా కొనుగోలు చేసిన వారికి రసీదులు ఇవ్వాలని ఆదేశించారు,ఎరువులు,విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించినా బ్లాక్ మార్కెట్ కు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,రద్దీ ఉంటే స్లిప్పులు జారీ చేసి క్రమపద్ధతిలో ఎరువులు ఇవ్వాలని, ఎక్కువ సేపు రైతులు నిరీక్షించకుండా ఉండేలా చూడాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 29న మెదక్ జిల్లాలో ప్రధాన కమిషనర్ల పర్యటన




**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 24(ప్రజాబలం)**మెదక్ జిల్లా:మెదక్/ఈనెల 29 రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ మరియు రాష్ట్ర సమాచార కమిషనర్లు, తెలంగాణ సమాచార కమిషన్, మెదక్ జిల్లా పర్యటన ఖరారు. కలెక్టర్

సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టం గురించి పౌర సమాచార అధికారులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.కలెక్టరేట్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం రిసోర్స్ పర్సన్ యూసఫ్ అలీ ఆధ్వర్యంలో పౌర సమాచార అధికారులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు,గురువారం కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణి హాలులో జరిగిన సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



29-07-2025 నాడు రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ మరియు రాష్ట్ర సమాచార కమిషనర్లు, తెలంగాణ సమాచార కమిషన్, హైదరాబాద్ నుండి మెదక్ వరకు పర్యటన కార్యక్రమం. ఉంటుందన్నారు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఒక పిఐఓ ఉంటారని. అతను లేదా ఆమె ప్రజల సమాచార అభ్యర్థనలను స్వీకరించి,వాటికి సమాధానం ఇస్తారని తెలిపారు.సమాచార హక్కు చట్టం చట్టం గురించి పౌర సమాచార అధికారులు మరింత అవగాహన కలిగి ఉండాలని దరఖాస్తుదారులకు సమాచారం అందించడం సంబంధిత అధికారుల బాధ్యత అని ఆయన అన్నారు.నిబంధనలకు లోబడి పౌరులకు సమాచారం అందించడంలోజవాబుదారీతనంతో వ్యవహరించాలన్నారు. సదస్సులో, అధికారులు చట్టం యొక్క వివిధ అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని ముఖ్యంగా పౌరుల నుండి అభ్యర్థనలను స్వీకరించడం, సమాచారాన్ని అందించడం, మరియు అప్పీళ్లను నిర్వహించడం వంటి విషయాలపై. స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు,జిల్లాలో ఆర్టీఐ ప్రక్రియ సజావుగా జరిగేలా చూసుకోవాలి సమాచార అభ్యర్థనలను సకాలంలో అందించడానికి, ప్రజలకు అవసరమైన సమాచారం సులభంగా అందించడానికి ఈచట్టంఉపయోగపడుతుందన్నారు.జిల్లాలో ఆర్టీఐ పెండింగ్ దరఖాస్తులపై వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,డిఆర్ఓ భుజంగరావు, అదనపు ఎస్పీ మహేందర్, సమాచార హక్కు చట్టం రిసోర్స్ పర్సన్ యూసఫ్ అలీ, ఆర్డీవోలు నర్సాపూర్ మహిపాల్ రెడ్డి తూప్రాన్ జై చంద్రారెడ్డి, మెదక్ రమాదేవి పౌర సమాచార అధికారులు, పోలీస్ యంత్రాంగం పాల్గొన్నారు.

# నూతన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులను అభినందించిన నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి



**ఖమ్మం ప్రతినిధి జులై 24 (ప్రజాబలం)** హైదరాబాద్ లోని స్థానిక తాజ్ కృష్ణ హోటల్ లో ఖమ్మం నగరానికి చెందిన తిగుళ్ల వెంకట రమణ నూతన సొసైటీ అధ్యక్షులు మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా నియమితులైన దేర్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ గారిని శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఫౌండర్ మరియు చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో సంఘాలను, సేవా కార్యక్రమాలను బలోపేతం చేసి కుమ్మరులందరూ ఆర్థికంగా ఎదగటానికి తగిన తోడ్పాటున అందించాలని సూచించారు. స్థానిక బంజారాహిల్స్ లోని తాజ్ కృష్ణ హోటల్లో మర్యాదపూర్వకంగా కలుసుకొని భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ నూతన సొసైటీ కార్యదర్శి డాక్టర్ ఇలాసాగరపు ప్రసాద్ కుల శ్రేయోభిలాషి మిత్రులు మారుపాక యాకన్న పాల్గొని కులస్తుల ఐక్యత కొరకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్న నడిగొండ నరేష్ ప్రజాపతి గారిని అభినందించారు

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్

## రూ: 1.52 కోట్లు విలువ గల 38 కిలోల పల్లాడియం కార్బన్ స్వాధీనం.

## ముగ్గురు నిందితుల అరెస్ట్,కారు మరియు 5 సెల్‌ఫోన్లను స్వాధీనం.

## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 24(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/**గురువారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో విలేకరుల సమావేశంఏర్పాటు చేశారు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వివిధ ఫార్మా కంపెనీలలో పల్లాడియం కార్బన్ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను సంగారెడ్డి సిసిఎస్, ఐడిఏ బొల్లారం పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో సుమారు రూ: 1.52 కోట్లు విలువ గల పల్లాడియం కార్బన్ స్వాధీనం చేసుకొని, 3- నిందితులను అరెస్ట్ చేశారు,వివరాలలోనికి వెళితే 01/02.12.2024 రాత్రి ఐడిఏ బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్.వి కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్లాట్ నెం.151 లో ఉన్న రాంపెక్స్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పల్లాడియం కార్బన్ దొంగతనం జరిగినట్లు బొల్లారం పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది,జిల్లా ఎస్పీ ఆదేశానుసారం సిసిఎస్ సంగారెడ్డి, ఐడిఏ బొల్లారం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది,సాంకేతిక ఆధారంగా, నమ్మదగిన సమాచారం మేరకు గురువారం నాడు 24.07.2025, ఉదయం 6:00 గంటల సమయంలో, కాజిపల్లి చౌరస్తా, ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ వద్ద ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 38 కిలోల పల్లాడియం కార్బైన్,5 సెల్ ఫోన్లను స్వాధీనం చేశామన్నారు,అరెస్టు చేసిన నిందితులు మహారాష్ట్రకు చెందిన 1.అమోల్ బాపు జాగడే(29)2 రవీంద్ర భగవాన్( 29)3 గణేష్ మహాదేవ్ రాథోడ్ (28)1సాంబశివుడు,2 అక్షయ్ చవాన్,3 లాలా పాటిల్ అనే మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు,ఆరుగురు నిందితులు కూడా నేర ప్రవృత్తి కలిగి పలు కేసులలో ఉన్నారని అన్నారు,నేర ప్రవృత్తి ప్రధాన నిందితుడు నేరస్థుడు సాంబశివుడు వివిధ ఫార్మా కంపెనీలో పని చేయడం వలన అతనికి పల్లాడియం కార్బన్ యొక్క విలువ గురించి పూర్తి అవగాహన కలదు. దానిని ఆధారంగా చేసుకుని తప్పుడు మార్గంలో అక్రమంగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో గతంలో అతను పూణేలో ఫార్మా కంపెనీలో పనిచేసేటప్పుడు అక్కడ అతనితో పని చేస్తున్నా ప్రసాద్ మరియు అన్మోల్ జగ్గే రాజుతో పరిచయం చేసుకొని, ఫార్మా కంపెనీలో పల్లాడియం కార్బన్ ను దొంగతనం చేసి తీసుకురావలసిందిగా, దానిని అమ్మగా వచ్చిన డబ్బులను సమానంగా పంచుకుందాం అని చెప్పి, నేరస్తుడు సాంబశివుడు పూణేలో లో పని మానేసి తిరిగి హైదరాబాద్ వచ్చి పల్లాడియం కార్బన్ లభించే ఫార్మా కంపెనీల గురించి తెలుసుకుంటూ అక్కడ పనిచేస్తున్న స్టోర్ సిబ్బందికి డబ్బులు ఆశ చూపెట్టి అట్టి కంపెనీ యొక్క మెటీరియల్ గురించి పూర్తి సమాచారం తీసుకొని ప్రసాద్ టీం లేదా అన్మోల్ జాగడే టీంకు తెలియజేస్తుండేవాడు,ఇతర కేసుల వివరాలు,2022 %-%సాంబశివుడు, అమోల్ జాగడే గ్యాంగ్ 6.11 కిలోల పల్లాడియంని రాంపెక్స్ ల్యాబ్స్, ఐడిఏ బొల్లారం నుండి దొంగతనం చేశారు.2023 %-% సాంబశివుడు గ్యాంగ్ 35 కిలోల పల్లాడియంను న్యూ ల్యాండ్ కంపెనీ, గుంటపల్లి నుండి దొంగతనం చేశారు.2025 %-% సాంబశివుడు, అమోల్ జాగడే గ్యాంగ్ 127.350 కిలోల పల్లాడియంను అరీన్ లైఫ్ సైన్సెస్, సదాశివపేట నుండి దొంగతనం చేశారు. అలాగే కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో పలు రసాయనాలను దొంగతనం చేశారు.తాజా కేసుల చేర్పు:

1.క్రైం నెం. 216/2024 %-% 8 కిలోల పల్లాడియం, విలువ: ?24,00,000/-

2.క్రైం నెం. 22/2022 %-% 6.11 కిలోల పల్లాడియం, ఐడిఏ బొల్లారం పోలీసు స్టేషన్

3. క్రైం నెం. 58/2025 %-% 110 కిలోల తడి పల్లాడియం, 55 కిలోల పొడి పల్లాడియం, సదాశివపేట పోలీసు స్టేషన్

4. క్రైం నెం. 168/2023 %-% 35 కిలోల పల్లాడియం కార్బన్, గుమ్మడిదల పోలీసు స్టేషన్

5. క్రైం నెం. 20/2025 %-% వివిధ రసాయనాలు 16.81 కిలోల, బీదర్ న్యూ టౌన్ పోలీసు స్టేషన్

6. గుజరాత్ రాష్ట్రం %-% సోడియం గ్లూకోనేట్ 5 కిలోలు, విలువ: ?95,000/-

7. కుర్కుంబ్ (2020) %-% బ్రిన్జ్ కెమికల్ పౌడర్ 7.55 కిలోలు, విలువ: ?2,00,000/-

8. ముంబై (2025) %-% రసాయన పౌడర్ 18 కిలోలు, విలువ: ?70,000/-

ఈ కేసు చేధనలో కీలకంగా ఉన్న సిసిఎస్ ఇన్స్పెక్టర్ వి.శివకుమార్, ఇన్స్పెక్టర్ పి.రాము నాయుడు, ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ఐడిఏ బొల్లారం పోలీసు స్టేషన్, ఎస్ఐ శ్రీకాంత్ మరియు సిబ్బంది రేక్య,అన్వర్,శశిధర్, ప్రశాంత్, ఉదయ్ కిరణ్, సతీష్, వామ్ దాస్,మోహన్ లను ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ అభినందించారు,ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు డిఎస్పీ ప్రభాకర్,ఇన్స్పెక్టర్ వి.శివకుమార్ (సిసిఎస్),ఇన్స్పెక్టర్ పి. రాము నాయుడు (సిసిఎస్)ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి (ఐడిఏ బొల్లారం)ఎస్ఐ శ్రీకాంత్ (సిసిఎస్)మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గోదావరి ప్రభావం పెరిగింది ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలి:: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.







**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూలై 24 :** గోదావరి ప్రభావం పెరిగింది ప్రజలు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు.గురువారం ఏటూరు నాగారం మండలంలోని దొడ్ల, కొండాయి బ్రిడ్జి గోదావరి వరద ఉధృతి ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు రోజులు కురుస్తున్న వర్షానికి గోదావరి వరద ఉదృత పొంగిందనీ, తాత్కాలిక రోడ్డు కొట్టుకొని పోయిందని, కొండాయి గ్రామ ప్రజలకు నిత్యవసర సరుకులు, వైద్యాధికారులను అందుబాటులో ఉంచామని ప్రజలకు కావలసిన సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టామని అత్యవసర పనుల కోసం ఒక బోటును అందుబాటులో ఉంచామని, అదనంగా రెండు బోర్డులు ఈ రోజు తెప్పించడం జరుగుతుందని, గ్రామ ప్రజలకు సంబంధిత అధికారులను అందుబాటులో ఉంచామని తెలిపారు.

దీనితోపాటు సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాల్లో రెండు బోట్లను సమకూర్చుకున్నామని అదేవిధంగాఎన్డీ ఆర్ఎఫ్ టీం తో పాటు నాలుగు బోట్లు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.ప్రస్తుత సమయంలో జిల్లా లో, ఎగువేల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరి ఉధృతి పెరిగిన దృశ్య ముంపు గ్రామాల ప్రజల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

జిల్లాలోని పలు లోతట్టు ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా వారికి నెలకు సరిపడే నిత్యవసర వస్తువులను సిద్ధం చేశామని, అత్యవసర సమయాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి బోట్లను ఏర్పాటు చేయడమే కాకుండా ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను నియమించామని ఆయన తెలిపారు. వీటితోపాటు అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉన్నారని వివరించారు. జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వర్షాకాలంలో ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తంగా ఉండాలన్నారు.వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అన్నారు. అత్యవసర సేవలకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు మేరకు రానున్న మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ సమయంలో వర్షం వస్తుందో తెలీదు కాబట్టి ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొంగి పొర్లే నది నాలాలు దాటకుండా గ్రామాలలో టాం టాం ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పొంగిపొర్లే వాగులు, రహదారుల్లో ప్రజలు రవాణా చేయకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని సూచిక బోర్డు ఎర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు అత్యవసర సేవలకు తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.వరద ఉధృతి ఎక్కువ ఐతే వెంటనే జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రజలు సహకరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ నాగరాజు, తహసిల్దార్ జగదీష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఇల్లేందు రోడ్డులో స్తంభించిన రాకపోకలు?

## తీవ్ర ఇక్కట్లలో ప్రయాణికులు





ఖమ్మం రోడ్డు విస్తరణలో భాగంగా రఘునాథపాలెం మండలం మంచుగొండ గ్రామం వద్ద కల్వర్టును తొలగించి అప్రోచ్ రోడ్డు నిర్మించి అధికారులు ట్రాఫిక్ ను డైవర్ట్ చేసారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోవడంతో వాహనాలు బురదలో కూరుకుపోయి గంటల తరబడి ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఖమ్మం ఇల్లేందు రహదారిపై ఆర్అండ్బి అధికారుల నిర్లక్ష్యంపై ప్రజలు మండిపడుతున్నారు. ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఆర్అండ్బి అధికారులు తక్షణమే స్పందించి వెంటనే అప్రోచ్ రోడ్డు నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సీజనల్ వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షలు చేయాలి

### – జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి :సీజనల్ వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఆయుష్ ఆసుపత్రిని పరిశీలించి, నూతనంగా నిర్మాణం జరుగుతున్న 100 పడకల ఆసుపత్రి పనులు , నిర్మాణం పూర్తి చేసుకున్న తాత్కాలిక క్యాజువాలిటిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ఆసుపత్రి వెనుక ఉన్న చిన్న సందు విస్తరించి అక్కడి నుంచి సెప్టిక్ తరలింపు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా రిపోర్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్, నర్సింగ్ సూపరింటెంట్ జమున సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేసీఆర్ కిట్టు అందజేసిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



చొప్పదండి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం చేపట్టి ఎంతో మంది పేదలకు, విద్యార్థులకు, సహాయం చేయగా, ఈ సారి వినూత్నంగా కేసీఆర్ కిట్టు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా పంపిణీ చేయగా రాజన్న సిరిసిల్ల జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త గంగిపెల్లి రాజశేఖర్-కవిత దంపతులకు గత నెలల క్రితం జన్మించగా,కేటీఆర్ మీద అభిమానంతో వారి కుమారునికి కేటీఆర్ అని నామకరణం చేసారు.వారికి కేటీఆర్ జన్మదినం సందర్భంగా చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి గురువారం కేసీఆర్ కిట్టు అందజేశారు.కేటీఆర్ పుట్టినరోజు పురస్కరించుకుని కేసీఆర్ కిట్టు వచ్చిందని ఆ దంపతులు ఆనందం వ్యక్తం చేసారు.

## ఘనంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు

### కేటీఆర్ జన్మదిన సందర్భంగా తెలంగాణ భవన్ కు భారీగా తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు

### తెలంగాణ భవన్ లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న నాయకులు

తన పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అభిమానులకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా తెలంగాణ భవన్ పరిసరాలు కోలాహలంగా మారాయి. తమ అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి రాష్ట్రం నలుమూలల నుంచి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడానికి సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా భారీ ఎత్తున సేవా కార్యక్రమాలు చేస్తున్న అభిమానుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది చెప్పారు. తనను అభిమానించే వారి ప్రేమ ఆశీర్వాదాలతో మరింత ఉత్సాహంగా ప్రజాసేవలో పాల్గొంటానన్నారు.

## ఆరోగ్యశ్రీలో కరోనా ను చేర్చాలని మా అందోళన

### కేసీఆర్ అక్రమ కేసులు బనాయించారు మంత్రి సీతక్క



హైదరాబాద్ మనోరంజన్ కాంప్లెక్స్ ముందు మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. కరోనా వ్యాధిని ఆరోగ్యశ్రీలో చేర్చాలని ఇందిరా పార్క్ వద్ద ఏప్రిల్ 2021లో మేము నిరసన దీక్ష చేపట్టామని అన్నారు. గత ప్రభుత్వము మాపై అక్రమ కేసులు బనాయించి కోర్టుల చుట్టూ తిప్పుతోంది. కోర్టుల మీద పూర్తి విశ్వాసం ఉంది . మేము ఎలాంటి తప్పు చేయలేదు, కాబట్టి నిర్దోషులుగా నిరూపించుకుంటాం. నాతోపాటు, ఎన్ఎస్యుఐ అప్పటి రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరు వెంకట్, హైదరాబాద్ ఇండస్ట్రీ అధ్యక్షుడు అభిజిత్ తో పాటు యూత్ కార్యకర్తలపై కేసులు నమోదు చేయించారు . కరోనాతో పేద ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆస్తులు అమ్ముకొని లక్షలు ఖర్చుచేసి చికిత్స చేసుకోవాల్సి వస్తోంది అన్న ఆవేదనతో మేము దీక్ష నిర్వహించాము. ప్రజల బాధలు చూడలేక మేము అప్పుడు నిరసన దీక్ష చేపట్టాం. అయితే మా మీద కక్ష కట్టిన ప్రభుత్వం మేము కరోనాను వ్యాప్తి చేస్తున్నామని తప్పుడు కేసులు నమోదు చేసిందని అన్నారు.

కరోనాకాలంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు భరోసా కల్పించి అండగా నిలిచిన చరిత్ర మాది. అలాంటి మాపై కరోనాను వ్యాప్తి చేస్తున్నామని కేసీఆర్ కేసులు నమోదు చేశారు . ప్రైవేట్ ఆస్పత్రుల్లో లక్షలు వెచ్చించలేక కరోనాతో ఎందరో ప్రాణాలు కోల్పోయారు. అందుకే కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చి వారి ప్రాణాలు కాపాడాలన్న ఉద్దేశంతో ధర్నా చేపట్టామని అన్నారు. ఇదే విషయాన్ని మా తరఫున సీనియర్ న్యాయవాదులు కృష్ణ కుమార్ గౌడ్, ఎస్ఎస్ రావు, నరేందర్ వాదనలు వినిపించారు . మా వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను ఆగస్టు 13 కు వాయిదా వేసింది. కెసిఆర్ తప్పుడు కేసుల కారణంగానే కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని అన్నారు.

## ఇరిగేషన్ రంగాన్నిగాడిలో పెట్టిన చంద్రబాబు మంత్రి నిమ్మల

అమరావతి సచివాలయంలో సర్ ఆర్థర్ కాటన్ వర్ధంతి కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొని నివాళులర్పించారు. మంత్రి మాట్లాడుతూ ఆనాడు ఆంగ్లేయుడైన ఆర్థర్ కాటన్ ముందు చూపుతో ధవళేశ్వరం ఆనకట్ట తో పాటు ఉభయ గోదావరి జిల్లాల్లో కాలువల నిర్మాణాలకు,కృష్ణా ఆనకట్టకు కృషి చేసిన మహనుభావుడని అన్నారు. గత జగన్ ఐదేళ్ల పాలనలో పోలవరం ప్రాజెక్టుతో పాటు ఇరిగేషన్ శాఖ విధ్వంసంతో కాటన్ దొర ఆత్మసైతం క్షోభిస్తోంది. విధ్వంశానికి గురైన పోలవరం ప్రాజెక్టుతో పాటు, ఇరిగేషన్ రంగాన్ని చంద్రబాబు గాడిలో పెట్టారు. కాటన్ మహాశయుడి స్పూర్తితో గోదావరి వరద జలాలు వృధాగా సముద్రంలోకి పోకుండా పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు చంద్రబాబు. నదుల అనుసంధానం చేసి రాష్ట్రంలో కరువు లేకుండా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యంగా పనిచేస్తున్నారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి అటు ఉత్తరాంధ్రకు, ఇటు రాయలసీమకు సాగు, త్రాగునీరు అందించనున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పంట కాలవలు, మురుగు డ్రైన్ మెయింటినెన్స్ పనులకు రూ 700 కోట్లను కేటాయించి సాగునీరు సక్రమంగా అందిస్తున్నామని అన్నారు.

## సికింద్రాబాద్ లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

### పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని

సికింద్రాబాద్. కేటీఆర్ జన్మదిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా ఫ్లెక్సీలను తొలగించినంత మాత్రాన ప్రజల హృదయాల నుండి కేటీఆర్ ను దూరం చేయలేరని మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. బన్సీలాల్ పేట్ సెయింట్ ఫిలోమినా పాఠశాలలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్,మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ లు విద్యార్థులకు సైకిళ్లను, పాఠశాల తరగతి సామాగ్రిని పంపిణీ చేశారు. మున్సిపల్ మంత్రిగా సేవలందించి హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత కేటీఆర్ కు దక్కుతుందని అన్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా కేటీఆర్ గర్భిణీ స్త్రీలకు ఉచితంగా వైద్య కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్లెక్సీలను తొలగించడం సరికాదని ఫ్లెక్సీలను తొలగించాలని తాముకుంటే గత పది ఏళ్లలో కాంగ్రెస్ జెండా కనబడేది కాదని అన్నారు.

## కొట్టుకున్న పవన్ అభిమానులు

మచిలీపట్నంలోని రేవతి థియేటర్ లో పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కొట్టుకున్నారు. సహనం నశించిన పోలీసులు లాఠీలకు పని చెప్పారు. పరిమితికి మించి ప్రీమియర్ షోకి అనుమతి ఇవ్వడం ఘటనకు దారి తీసింది. పవన్ ఫ్యాన్స్ థియేటర్ ఎంట్రన్స్ గేట్ గ్లాసులు ధ్వంసం చేసారు.ఒకరిపైఒకరుపిడిగుద్దులు గుద్దుకు న్నారు.వాటర్బాటిల్స్తోఫైటింగ్ చేసుకున్నారు.

## సరైన భోజనం లేదని విద్యార్థుల అందోళన

పెద్దపల్లి మంథని అంబేద్కర్ కూడలిలో ఎస్సీ బాలుర వసతి గృహం విద్యార్థులు ఆందోళనకు దిగారు. వార్డెన్ తీరు నిరసిస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. సకాలంలో సరైన భోజనం పెట్టడం లేదని ఆరోపించారు. వార్డెన్ పట్టించుకోకపోవడంతో ఖాళీ కడుపులతో విద్యాభ్యాసం చేయాల్సి వస్తుందని ఆందోళన చేసారు. సమయానికి పాఠశాలలకు కళాశాలలకు వెళ్ళలేకపోతున్నామని అన్నారు. పోలీసులు విద్యార్థులను సముదాయించడంతో ఆందోళన సద్దుమణిగింది.

## ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, విత్తనాల దుకాణాల ఏర్పాటు.

**రైతులకు ఉత్తమ సేవలు అందించాలి.**

**మహిళా సంఘాలు వ్యాపారంలోను రాణించాలి.**

**రాష్ట్రంలోనే ప్రప్రథమంగా జిల్లాలో 23 ఎరువులు %ల% విత్తనాల దుకాణాల కేటాయింపు.**

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.**

**బోయినపల్లి మండలం లో 2 ఎరువులు విత్తనాల దుకాణాలు ప్రారంభం.**



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి,( ప్రజాబలం ), ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు రైతులకు ఉత్తమ సేవలు అందించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పేర్కొన్నారు. ఇందిరా అమ్మాయిల కింద బోయినపల్లి మండలం కేంద్రంలో ధరిత్రి మహిళా సమాఖ్య, అలాగే విలాసాగర్ గ్రామంలో విలాసాగర గ్రామైక్య సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన ఎరువుల %ల% విత్తనాల దుకాణాలను చొప్పదండి ఎమ్మెల్యే, కలెక్టర్ కలిసి గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం మేరకు ఇందిరా మహిళా శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్న మనీ తెలిపారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రైతన్నలకు ఉత్తమ సేవలు అందించేలా మహిళా సంఘాలకు ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న మన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే మూడు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రప్రథమని వెల్లడించారు. మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మహిళా సంఘాల బాధ్యులు ఐక్యంగా తమ దుకాణాలను సమర్ధవంతంగా నిర్వహించి ఆర్థికంగా మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శాతరాజు పల్లి లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా వేములవాడ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు ఆదేశాల మేరకు పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు. మనో రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజున వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాతరాజు పల్లి గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పసవం జరిగిన ఆడబిడ్డలకు కెసిఆర్ కిట్ పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యం కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్, ఫ్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి, వేములవాడ మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, బార్ కౌన్సిల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గుడిసె సదానందం, వార్డ్ ఇన్చార్జిలు సతీష్ రెడ్డి, అనిల్ కుమార్, పార్టీ నాయకులు మెట్ట దేవానంద్, బాలయ్య, జనార్దన్ రెడ్డి, రామచంద్రం, పరశురాం, ఇబ్రహీం, బషీర్, కొమురయ్య, పురుషోత్తం, మహేందర్, సాయి, అనిల్, రాజ్ కుమార్, అనిల్ రెడ్డి, తిరుపతి, నరేష్ కుమార్, వీరేందర్, మనోజ్ కుమార్ మరియు పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు 14వ వర్ధంతి వేడుకలు

– తాత ఆశయాలను కొనసాగిస్తా..

– ప్రజలకు మరింత సేవ చేసేందుకు కృషి చేస్తా..



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూలై 24** స్నేహశీలి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు 14 వర్ధంతిని హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ లో ఘనంగా నిర్వహించారు.ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు వొడితల ప్రణవ్ .అనంతరం ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు,ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ రాజ్యసభ సభ్యునిగా,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా అనేక సేవలు అందించిన మహోన్నత వ్యక్తి అని,వారి బాటలో నడుస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.పేద కుటుంబంలో జన్మించిన వారు విద్యకు దూరం కావొద్దని ఆలోచించిన వ్యక్తి రాజేశ్వర్ రావు అని,ఆనాటి ప్రధానమంత్రి పి.వీ.నరసింహారావుకు చేదోడు వాదోడుగా ఉండి ఆపద సమయంలో దేశ రాజకీయాల్లో తన వంతు సహాయం చేసి రాజకీయ చతురత ప్రదర్శించారని ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు.తాత వారసుడిగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ విద్య,వైద్య విషయంలో ముందుండి పేద ప్రజలకు మరింత సేవ చేస్తానని తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు అభిమానులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండగడుతుంది.

**వేములవాడ అర్బన్ మాజీ జడ్పిటిసి మేకల రవి.**

**అనుపురం గ్రామంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.**

**గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా తల్లి, బిడ్డలకు కేసిఆర్ కిట్.**




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున కేటీఆర్ జన్మదిన వేడుకలను మహిళా మణులతో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని వేములవాడ అర్బన్ మాజీ జడ్పిటిసి మేకల రవి అన్నారు. వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్ కు శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం తల్లి బిడ్డలకు కేసిఆర్ కిట్ అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన మహిళలకు కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా కెసిఆర్ కిట్ ను అందజేశామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన తల్లి, బిడ్డలకు, కెసిఆర్ కిట్ ను అందజేశామని అలాగే అమ్మాయి పుడితే 13000/– అబ్బాయి పుడితే12000/– రూపాయలు అందించామని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అన్నింటినీ ఎండగడుతుందని విమర్శించారు. రానున్న రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపడుతుందని, కేటీఆర్ ముఖ్యమంత్రి అవుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు వారిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అనుపురం గ్రామ శాఖ అధ్యక్షులు మెరుగు శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ కొండపల్లి వెంకటరమణారావు, బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ వనపట్ల సందీప్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కర్రే శ్రీనివాస్, చీట్ల సతీష్, వనపట్ల నరసింహారెడ్డి, ఎర్ర ముత్తయ్య, శీలం రామచంద్రారెడ్డి, దుంతుల శ్రీనివాసరెడ్డి, వనపట్ల అనిల్ రెడ్డి, రాచూరి వెంకటేశం, వనపట్ల రాజిరెడ్డి, గాదె రాజమల్లు, ఎర్రం రవీందర్, విలాసాగర్ శేఖర్, నాంపల్లి రాములు, వేముల అనిల్ రెడ్డి, మిరియాల సత్యం, మేచినేని కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## లివర్ సమస్యతో బాధపడుతున్న బాలుడు.

**మా కొడుకును బ్రతికించండి సారు అని రోదిస్తున్న తల్లిదండ్రులు.**

**ఇల్లు లేని కడు నిరుపేద కుటుంబం, అద్దె ఇంట్లో జీవనం.**

**రెక్కాడితే గాని డొక్కాడని కడు నిరుపేద కుటుంబం.**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, తంగళ్ళపల్లి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన రెహనా భర్త బడే సాబ్, కుమారుడు అక్రమ్ (4) అనే ముస్లిం బాలుడు అనారోగ్యం ( లివర్) వ్యాధితో బాధపడుతున్నాడు. ప్రభుత్వము గానీ, ఎవరైనా దాతలు ఉంటే ఆదుకోగలరని తల్లిదండ్రులు చేతులు జోడించి రోదిస్తూ వేడుకుంటున్నారు. ఎవరైనా దయగల దాతలు ఆదుకోవాలని ఆలోచన ఉన్నవారు ఫోన్ పే నెంబర్.9704957895. విరాళాలు అందించి మా కొడుకు ప్రాణాలు కాపాడాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

## హనుమాజీపేటలో ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు.

**గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా తల్లి బిడ్డలకు కేసీఆర్ కిట్టు అందజేసిన బి ఆర్ ఎస్ నేతలు.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గురువారం రోజున వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామంలో పురపాలక, ఐటి శాఖ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవమైన తల్లి, బిడ్డలకు కెసిఆర్ కిట్టును అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కేటీఆర్ తన జన్మదిన సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజలకు ఏదో ఒక బహుమతి అందిస్తున్నాడని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన బాలింతలకు కేసిఆర్ కిట్ అందజేశామని అలాగే అమ్మాయి పుడితే 13000 /– అబ్బాయి పుడితే 12000 /– ఇచ్చామని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని ఎగవేసిందని అన్నారు. కేటీఆర్ గిఫ్టుల పంపిణీ పై బాలింతలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ జంకె విజయ – శ్రీనివాస్ రెడ్డి, యువ నాయకులు పసుల అంజిబాబు, సీనియర్ నాయకులు కొమ్ము మల్లయ్య, తీపి రెడ్డి అశోక్ రెడ్డి, అన్నవేని శ్రీను, అన్నవేని రవి, సందెల సత్తయ్య, మెరుపుల కార్తీక్, పల్లికొండ జలంధర్, సందెల నరేష్, గసికంటి దేవయ్య,, గౌర్రె మైసయ్య, కోడం రవి తదితరులు పాల్గొన్నారు.

## 3 గురు ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్.

## 10 ద్విచక్ర వాహనాల స్వాధీనం.




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, తంగళ్ళపల్లి,( ప్రజాబలం ),** తంగళ్ళపల్లి మండలంలో ఇటీవల కాలంలో కొనసాగుతున్న ద్విచక్ర వాహనాల దొంగతనాలపై పోలీసు విభాగం కఠినంగా వ్యవహరించింది. సిరిసిల్ల రూరల్ సీఐ కే. మొగిలి తెలిపిన వివరాల ప్రకారం తంగళ్ళపల్లి ఎస్సై ఎం. ఉపేంద్ర చారి, మరియు పోలీస్ సిబ్బంది చాకచక్యంగా దర్యాప్తు చేపట్టి ముగ్గురు దొంగల గ్యాంగ్ ను గుర్తించి వారిలో ఇద్దరిని అరెస్టు చేశారు. ఒకరు పరారీలో ఉన్నారు. అరెస్టు చేసిన దొంగలు తంగళ్ళపల్లి, ముస్తాబాద్, మాచారెడ్డి, సిరిసిల్ల, వేములవాడ ప్రాంతాల్లో గత ఏడు నెలలుగా 10 బైకులు దొంగలించినట్లు పోలీసులు గుర్తించారు. దొంగతనం చేసిన కొన్ని వాహనాలను చందుర్తి, కరీంనగర్, సిరిసిల్ల ప్రాంతాల్లో తక్కువ ధరలకు విక్రయించినట్లు వెల్లడైంది. వాహనాలు కొనుగోలు చేసిన వారిపై కూడా కేసులు నమోదు చేసి, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఆడెపు రవికుమార్, తండ్రి శ్రీనివాస్, పద్మశాలి కులం, బి వై నగర్, సిరిసిల్ల నివాసితుడు. మరో వ్యక్తి వివరాలు వెల్లడించలేదు. పరారీలో ఉన్న మూడో వ్యక్తిని త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ కేసులో చురుకైన దర్యాప్తు చేసి నిందితుల అరెస్టు చేసిన తంగళ్ళపల్లి ఎస్సై, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, కానిస్టేబుల్ నరేందర్, రామ్మోహన్, వికాస్ లను సిఐ అభినందించారు. వాహనాలకు సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లతో సహా నంబర్ ప్లేట్ తప్పనిసరిగా ఉండాలని, ఏ వ్యక్తి డాక్యుమెంట్లు లేని బైకును కొనుగోలు చేస్తే అతనిపైన కేసు నమోదు అవుతుందని ఎస్ఐ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మణికొండ అధికారుల నిర్లక్ష ధోరణి



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 24 జూలై 2025**మణికొండ మున్సిపాలిటి పరిధిలోని అలకాపూర్ లో గల ప్రసిద్ధి గాంచిన మహాత్మా గాంధీ పార్కులో తెలిసో తెలియని మాదిరి మునిసిపల్ అధికారుల అనుమతి గైకొని గైకొనకనో గతంలో షెడ్డు నిర్మించడ మైనదని, రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అట్టి షెడ్డు ఊగిసలాడుతుండగా స్థానికుల పిర్యాదు మేరకు గురువారం రోజున మునిసిపల్ సిబ్బంది వచ్చి కూల్చడం జరిగినదని స్థానికులు తెలియ పరుస్తూ, అట్టి స్థలంలో స్థానిక నాయకులు మద్దతుతో వెంటనే మళ్ళీ కట్టడం మొదలు పెట్టారనీ అందుకు మునిసిపల్ అధికారులు ప్రతి చర్యగా వారిపై చర్యలు తీసుకోక పోవడం, నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం విచిత్రంగా ఉన్నదని స్థానికులు వాపోతూ ఇట్టి చర్యల వలన అన్ని మునిసిపల్ పార్కులలో కుడా ఇట్టి రకమైన చర్యలు మొదలు కావచ్చునని అందుకు మునిసిపల్ అధికారులు చట్ట రీత్యా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరడమయినది.

## ఇండియన్ టెకీలను తీసుకోవద్దు.. గూగుల్, మైక్రోసాఫ్ట్‌కు ట్రంప్ ఆదేశాలు !

న్యూఢిల్లీ జూలై 24 గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు. చైనాలో ఫాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ టెక్ కంపెనీలు అధిక లాభాలు గడించినట్లు తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టుబడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు.

# పాఠశాలల్లో వసతులపై కలెక్టర్ మను చౌదరి ఆకస్మిక తనిఖీ



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 24:** విద్యార్థులు ఇష్టంగా చదువుకుని మంచి ఫలితాలను సాధించాలని, అందుకు అవసరమైన వసతులను కల్పిస్తామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.

గురువారం శామీర్ పేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యా శాఖాధికారి విజయ కుమారి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, తరగతి గదులు ఎన్ని ఉన్నాయని హెడ్ మాస్టర్ ను అడిగారు. అదనపు తరగతి గదులు, టాయిలెట్లు అవసరమని హెడ్ మాస్టర్ తెలుపగా, ఇంజనీర్లతో అంచనాలు వేయించి ప్రతిపాదనలు పంపాలని కలెక్టరు సూచించారు. అనంతరం సిలబస్ ఎంత వరకు అయినదని, భోజనం ఎలా ఉంటుందని, హెడ్ మాస్టర్ అడిగినవి కాకుండా ఇంకేమైన మీకు సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను కలెక్టరు అడిగారు. అన్ని సౌకర్యాలు బాగున్నాయని, మధ్యాహ్న భోజనం కూడా బాగుంటుందని విద్యార్థులు సమాధానమిచ్చారు.



కలెక్టర్ పాఠశాలనంతా కలియ తిరిగి పరిశీలించారు. కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. విద్యార్థులకు అర్థం కాకుండా గంటల తరబడి తరగతులు తీసుకోవడం కంటే వారికి సులువుగా సారాంశం అర్థమయ్యేలా ఎలా చెప్పాలనే అంశాలను గ్రహించాలని టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట తహాసీల్దార్ యాదగిరిరెడ్డి, మున్సిపల్ కమీషనర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో దశలవారీగా అభివృద్ధి పనులు

## మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సలహాలు అవసరం లేదు

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వినోద్‌కుమార్




**మహబూబ్ నగర్ ప్రజాబలం ప్రతినిధి:** ప్రజా ప్రభుత్వంలో ఉమ్మడి జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తన హయాంలో మినీ ట్యాంక్‌బండ్ పనులు, అండర్ డ్రైనేజీ కోసం రూ.250 కోట్లు తెచ్చిన, మన్యంకొండ వద్ద రోప్‌వే కోసం టెండర్లు అయ్యాయని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికల సమయంలో జేఎన్‌టీయూ వచ్చిందని హడావిడి చేశారని, మరి ఆ జీవో ఎక్కడుందని ప్రశ్నించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో పీయూకు లా, ఇంజనీరింగ్ కళాశాలలు మంజూరు అయ్యాయని, యూనివర్సిటీ అభివృద్ధికి రూ.100 కోట్లు తీసుకురావడం జరిగిందన్నారు. మాజీ మంత్రి హయాంలో కేవలం శిలాఫలాలకే పరిమితమయ్యారని, కాని కాంగ్రెస్ ప్రభుత్వం దశలవారీగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి సలహాలు, సూచనలు మా ప్రభుత్వానికి అవసరం లేదన్నారు. మరో సీనియర్ నాయకుడు ఎన్‌పీ.వెంకటేశ్ మాట్లాడుతూ బీసీల గురించి మాట్లాడే అర్హత మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు లేదని విమర్శించారు. వైఎస్ఆర్ హయాంలో 34 శాతం బీసీ రిజర్వేషన్లు ఉంటే కేసీఆర్ వచ్చిన తర్వాత 23 శాతం చేసినప్పుడు మీరు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. మాజీ మంత్రి మాటలకు ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవాచేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నాయకత్వంలో కార్పొరేషన్‌లోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలిపారు. రానున్న ఎన్నికల దృష్టిలో పెట్టుకొని మాజీ మంత్రి రాజకీయ లబ్ధికోసం కోసం మాట్లాడుతున్నారని ఆరోపించారు. సమావేశంలో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు అజ్మత్‌అలీ, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.

## రాజన్నకు కోడె ముక్కు చెల్లించిన బిఆర్ఎస్ శ్రేణులు.

## గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా బాలింతలకు కేసీఆర్ కిట్ అందజేసిన నాయకులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణంలో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముందుగా దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామికి జంట కోడె మొక్కులు చెల్లించుకుని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేములవాడ బి ఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా బాలింతలకు 200 ల కెసిఆర్ కిట్ లను అందజేశారు. ఈ సందర్భంగా బాలింతలు మాట్లాడుతూ కేటీఆర్ జన్మదిన సందర్భంగా కేసీఆర్ కిట్లను అందజేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. రానున్న ఎన్నికలలో మళ్లీ బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు






మనోహర్ రెడ్డి, ఫ్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, జోగిని శంకర్, సిరిగిరి చందు, నాయకులు నరాల దేవేందర్, వాసాల శ్రీనివాస్, నీలం శేఖర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ప్రేమ్ చారి, మల్లేశం, వెంకట్ రెడ్డి, ముద్రకోల వెంకన్న, కొండ కనకయ్య, సుంకపాక రాజు, రవిచంద్ర గౌడ్, కమలాకర్ రెడ్డి, అంజద్ పాషా, పర్వేజ్ ఉమర్, రఫీ, పోతు అనిల్ కుమార్, మంత సందీప్, సాయి పటేల్, మిద్దె వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులను వేధిస్తే... ఖబర్దార్

## బీసీ బిల్లు పై నోరుమెదపని కౌశిక్ రెడ్డిని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు రాళ్లతో కొట్టే పరిస్థితి వస్తుంది...

## ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ వార్నింగ్...

## పీసీసీ ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత హుజూరాబాద్ నియోజకవర్గంలో తొలి పర్యటన




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూలై 24** పీసీసీ ఉపాధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి హుజూరాబాద్ నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ కు గురువారం జమ్మికుంట పుర పరిధిలో ని కొత్తపల్లిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ నాయకులను వేధిస్తే...తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి స్వయంగా నియోజకవర్గానికి ఏమీచేయలేకపోయినా కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు అందించడంలో విఫలమవుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కమలాపూర్ లో ప్రజలకు కల్యాణలక్ష్మీ చెక్కులు అందిస్తే స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చెక్కుల కాలం పూర్తి అయిపోయిన తర్వాత ఇచ్చాడంటే ఎంత నిర్లక్ష్యమో అర్థం చేసుకోవచ్చు అని ఎద్దేవ చేశారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిపోయిందని కారుకు ఉన్న నాలుగు చక్రాలను నలుగురు పీక్కు పోయారని కారు డ్రైవర్ ఫామ్ హౌస్ లో పన్నాడని ఇకనైనా కౌశిక్ రెడ్డి ఇతర పార్టీల గురించి మాట్లాడడం మానేసి తన పార్టీలో ఉన్న పరేషాన్ పట్టించుకోవాలని సూచించారు. ఇకనైనా టిఆర్ఎస్ పార్టీ బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్లపై స్పందించకుంటే కౌశిక్ రెడ్డిని నియోజకవర్గంలోని బీసీలు రాళ్లతో కొట్టి తరిమేసే పరిస్థితి వస్తుందని తీవ్రంగా దుయ్యబట్టారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కాంగ్రెస్ పార్టీ యెగెలుస్తుందని పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తుంచుకొని నియోజకవర్గంలోని ప్రతి కాంగ్రెస్ నాయకులతో కలిసి గెలిపించుకునే బాధ్యత మాదే అని అన్నారు.అధిష్టానం ఎవరికి టికెట్ ఇచ్చినా నియోజకవర్గ బాధ్యులు, జిల్లా నేతలను కలుపుకుని గెలిపించడానికి కృషి చేస్తానని చెప్పారు.

ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తా ....

చుట్టూ 100 గ్రామాల నుండి వైద్యం కోసం వచ్చే జమ్మికుంట ప్రభుత్వా ఆస్పత్రి అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండే విధంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తో మాట్లాడి ఆస్పత్రిలో కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయిస్తానన్నారు. వ్యాపార కేంద్రమైన జమ్మికుంట నుండి హైదరాబాదుకు లోగడ నిత్యం బస్సులు నడిచేవని వాటిని కూడా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి బస్సుల పునరుద్ధరణకు చొరవ చూపిస్తానని బస్సులు ప్రారంభమైన మొదటి రోజు తానే స్వయంగా హైదరాబాద్ నుండి జమ్మికుంటకు బస్సులో ప్రయాణిస్తానని జమ్మికుంట ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరుకాల వీరేశలింగం,పొన్నగంటి మల్లయ్య, ఎగ్గని శ్రీనివాస్, ఎర్రబెల్లి రాజేశ్వరరావుల తోపాటుకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో నిందితురాలికి 03 సంవత్సరాల జైలు శిక్ష (1000) రూపాయల జరిమానా.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** హత్యాయత్నం కేసులో నిందితురాలకి మూడు సంవత్సరాల జైలు శిక్ష,1000/- రూపాయల జరీమాన విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాదవ్ గురువారం రోజున తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ సిఐ బి. వీరప్రసాద్ తెలిపారు.

ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ కు చెందిన కోనేటి రవి, అతని భార్య రాజమనీ ల కూతురు ప్రేమలత ప్రేమ వివాహం చేసుకోవడానికి ఫిర్యాది కూతురు సహకరించిందని అనుమానంతో తిప్పాపూర్ వార్డ్ వేములవాడకు చెందిన బొర్రోజు జనార్ధన్ తండ్రి రఘునాథం కులం ఆవుసల అనునతడి ఇంటికి వచ్చిన కోనేటి రవి అతని భార్య రాజమణి ఫిర్యాది కూతురితో మాట్లాడుతానని నమ్మించి బిల్డింగ్ పైకి తీసుకువెళ్లిన కోనేటి రాజమణి ఆమెను చంపాలనే ఉద్దేశంతో బిల్డింగ్ పై నుండి తోసి వేయగా ఫిర్యాదు కూతురుకు తీవ్ర గాయాలు కాగా ఫిర్యాది తేదీ, 07-02-2020 రోజు వేములవాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై మాలకొండ రాయుదు కేసు నమోదు చేయగా దర్యాప్తు అధికారి అయిన సి ఐ ఓ. వెంకటేష్ దర్యాప్తునంతరం కోర్టులో చార్జ్ షీటు దాఖలు చేయగా సి ఎం ఎస్ ఎస్ ఐ రవీంద్ర నాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేష్ లు కోర్టులో సాక్ష్యం ప్రవేశపెట్టగా పాసిక్యూషన్ తరపున అడిషనల్ పబ్లిక్ పాసిక్యూటర్ రాజిరెడ్డి వాదించగా, కేసు పూర్వాపరాలను పరిశీలించి అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాదవ్ నిందితునికి 03 సంవత్సరాల జైలు శిక్ష,1000/- రూపాయల జరిమానా విధించినట్లు వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్ తెలిపారు. పై కేసులో నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులు అప్పటి విచారణ అధికారులు, ఎస్సై మాలకొండ రాయుడు, సీ ఐ ఓ. వెంకటేష్, ప్రస్తుత సిఐ వీరప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజిరెడ్డి, సీఎం ఎస్ఐ రవీంద్రా నాయుడు, సీఎంఎస్ కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేష్ లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## పెరుగుతున్న పురుష వంధ్యత్వ స్పార్క్ యాక్షన్: ఫెర్టీ9 AI-ఆధారిత పురుష సంతానోత్పత్తి పరీక్షను ముందంజలోకి తెస్తుంది.




ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో తొలి AI వీర్యఅనలైజర్ను ప్రవేశపెట్టిన సంస్థగా గుర్తింపు, వేగవంతమైన, మరింత ఖచ్చితమైన ఫలితాల కోసం కీలక ముందడుగు.

హైదరాబాద్, జూలై 23, 2025 - ఐక్యరాజ్యసమితి జనాభా నిధి (UNFPA) తాజా గణాంకాల ప్రకారం, భారతదేశ సగటు సంతానోత్పత్తి రేటు 1.9కి పడిపోవడం భర్తీ స్థాయైన 2.1 కంటే తక్కువగా ఉండటం గమనార్హం. ఆంధ్రప్రదేశ్ (1.7) మరియు తెలంగాణ (1.8)లో ఈ రేట్లు మరింత తక్కువగా ఉండటం, సమకాలీన వంధ్యత్వ జోక్యాల అవసరాన్ని నొక్కి చెబుతోంది. ఈ నేపథ్యంలో, ఫెర్టీ ఫెర్టిలిటీ సెంటర్ అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సీమెన్ ఎనలైజర్ను ప్రవేశపెట్టి, రెండు రాష్ట్రాల్లో ఈ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువచ్చిన మొదటి బ్రాండ్గా నిలిచింది. పురుష కారకాలు సుమారు 50% వంధ్యత్వ సమస్యలకు కారణమవుతాయని పరిశోధనలు చెబుతున్నప్పటికీ, ఫెర్టీ ఆంతర్య డేటా ప్రకారం 95% ప్రాథమిక కన్సల్టేషన్లు మహిళల నుంచే వస్తున్నాయి. ఇది పురుషులలో ఇంకా వ్యాప్తి చెందాల్సిన అవగాహన లోపాన్ని వెల్లడిస్తుంది.

కొత్త ఏఐ విధానం వీర్యం యొక్క పరిమాణం, కదలిక, ఆకృతి మరియు జన్యు సమగ్రతపై అల్గోరిథం ఆధారిత విశ్లేషణలను అందిస్తూ సమస్యలను పరిష్కరిస్తుంది. ఇది ప్రతి నమూనాను విశ్లేషించి సింగిల్ మరియు డబుల్-స్ట్రాండ్ జన్యు విచ్ఛిన్నతలను గుర్తిస్తుంది, దీని వల్ల వేగవంతమైన, పకడ్బందీ నిర్ధారణ సాధ్యమవుతుంది. ఈ అధునాతన విశ్లేషణల ద్వారా ఐ.వి.ఎఫ్ (IVF) చికిత్సలలో ఉత్తమ నాణ్యత గల వీర్యాన్ని ఎంచుకోవడం సులభతరం అవుతుంది. ఫలితంగా, పిండం (ఎంబ్రియో) నాణ్యత మెరుగుపడి, గర్భస్రావం జరిగే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. ఈ పరిణామం సంతానలేమితో బాధపడుతున్న దంపతులు చికిత్స వైపు మరింత త్వరగా, పూర్తి విశ్వాసంతో అడుగులు వేయడానికి సహాయపడుతుంది.

డాక్టర్ జ్యోతి సి బుడి, మెడికల్ డైరెక్టర్, ఫెర్టీ9 ఇలా అన్నారు: "ప్రస్తుత రోజుల్లో పురుష వంధ్యత్వం పెరుగుతున్నప్పటికీ, అది తక్కువగా గుర్తించబడిన సమస్యగానే వుంది. ప్రారంభ దశలోనే సరైన రోగ నిర్ధారణ, ప్రతి జంట సంతానోత్పత్తి ప్రయాణాన్ని మారుస్తుంది. గ్లోబల్ స్టాండర్డ్ టెక్నాలజీకి అనుగుణంగా అత్యాధునిక సదుపాయాలతో ఫెర్టీ ఇప్పుడు ఖచ్చితమైన ఫెర్టిలిటీ కేర్కు కొత్త ప్రమాణాలను స్థాపిస్తోంది. పురుషుల ఫెర్టిలిటీ టెస్టింగ్ను సాధారణ ఆరోగ్య పరీక్షల మాదిరిగానే వేగవంతంగా, సమర్థవంతంగా, సంకోచం లేనిదిగా మార్చాలనే మా ప్రయత్నం. ఎందుకంటే సంతానోత్పత్తి బాధ్యత మహిళలది మాత్రమే కాదు, ఇద్దరి భాగస్వామ్య బాధ్యతగా గుర్తించాలి.'

శ్రీ వినేష్ గాధియా, సీఈవో, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఫెర్టీ ఫెర్టిలిటీ సెంటర్ ఇలా తెలిపారు, "ఫెర్టీ9లో, మేము IVF విజయాన్ని మెరుగుపరచడంలో నాణ్యత పట్ల రాజీ పడకూడదని లక్ష్యంగా పెట్టుకున్నాము. పిండం అభివృద్ధిలో మగ గామెట్ (వీర్యకణాల) పాత్ర దాదాపు 50% ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అందువల్ల ఖచ్చితమైన స్పెర్మ్ అంచనా ఎంతో కీలకం. సంప్రదాయ వీర్య పరీక్షలకు ఉన్న పరిమితులను దృష్టిలో ఉంచుకుని, మేము ఆధునికAI ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టాం. ఈ సిస్టమ్ వేగవంతమైన, అధిక ఖచ్చితత గల విశ్లేషణను అందించి, ఉత్తమమైన స్పెర్మ్ ఎంపికను సాధ్యం చేస్తుంది. తద్వారా ఆరోగ్యకరమైన పిండాలు ఏర్పడి, గర్భధారణ విజయాలు మెరుగవుతాయి. దీని ఫలితంగా, జంటలు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో, తల్లిదండ్రులయ్యే ప్రయాణాన్ని మరింత సులభతరం చేసుకోవచ్చు."

జూలై 25న ప్రపంచ IVF దినోత్సవాన్ని పురస్కరించుకుని, పురుష సంతానోత్పత్తిపై అవగాహన పెంచే దిశగా ఫెర్టీ 9 సికింద్రాబాద్లోని తన కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. జంటలు మరియు నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ వేడుక, మొదటి అడుగు వేయడంలో ఇంకా వెనుకడుగేస్తున్న పురుషులను ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ చొరవ ఫెర్టీ యొక్క రోగి - కేంద్రీకృత సంరక్షణ పట్ల ఉన్న నిబద్ధతను స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. ఆధునిక సాంకేతికతను సమగ్ర అవగాహన చర్యలతో అనుసంధానించడం ద్వారా, ఈ కేంద్రం చికిత్సా ఫలితాలను మెరుగుపరచడంతో పాటు మగవారి పునరుత్పత్తి ఆరోగ్యంపై భారతదేశం దృష్టిని సరికొత్త దిశగా మలుపుతిప్పుతోంది.

## అడ్డంకులను అధిగమించడం: భారతీయ. విద్యాలో ముస్లిం విద్యార్థులు విజయాన్ని ఎలా పునర్నిర్వచిస్తున్నారు

భారతదేశంలోని ముస్లిం విద్యార్థులు విద్యావిషయక విజయాల కథనాన్ని, ముఖ్యంగా వృత్తిపరమైన రంగాలలో, అడ్డంకులను ఛేదించి, విద్యావిషయక మరియు పోటీ పరీక్షలలో ప్రమాణాలను పెంచడం ద్వారా పునర్నిర్మిస్తున్నారు. గ్రామీణ మదర్సా నేపథ్యాలు మరియు మెట్రోపాలిటన్ కోచింగ్ కేంద్రాల నుండి అసాధారణమైన విద్యార్థులు ఉద్భవిస్తున్నారు, దీర్ఘకాలంగా ఉన్న స్టీరియోటైప్లను అధిగమిస్తున్నారు. వారి విజయం లోతైన వ్యక్తిగత నిబద్ధత, బలమైన సమాజ మద్దతు మరియు సామాజిక ముందస్తు ఆలోచనలను సవాలు చేయాలనే సంకల్పం నుండి వచ్చింది.

ఇటీవలి NEET UG ఫలితాలు దీనికి ఒక అద్భుతమైన ఉదాహరణను అందిస్తున్నాయి. గౌహతికి చెందిన ముస్లిం విద్యార్థిని మూసా కలీమ్ 99.97 పర్సంటైల్ సాధించి, అస్సాంలో 42,000 మంది దరఖాస్తుదారులలో అత్యధిక స్కోరు సాధించారు. 2024లో, 2.08 మిలియన్లకు పైగా విద్యార్థులు %చీజుజు% పరీక్షకు హాజరయ్యారు, దాదాపు 1.15 మిలియన్ల మంది అర్హత సాధించారు. ఇది ముస్లింలతో సహా అన్ని నేపథ్యాల నుండి విద్యార్థులు అత్యున్నత స్థాయిలో ఎలా పోటీ పడుతున్నారో ప్రతిబింబిస్తుంది. ముంబైలోని ఒక నిరుపేద కుటుంబానికి చెందిన ఉర్దూ-మాధ్యమ విద్యార్థిని అమీనా ఆరిఫ్ కడివాలా కూడా %చీజుజు ఖ+% 2024లో బలమైన స్కోరును సాధించింది. ఆమె సాధించిన విజయం చాలా మందికి స్ఫూర్తినిచ్చింది మరియు భాష లేదా సామాజిక స్థితి విజయానికి అడ్డంకి కాదని శక్తివంతమైన జ్ఞాపకంగా పనిచేసింది. ఈ విజయగాథలు యాదృచ్ఛికం కాదు - అవి స్థిరమైన కృషి మరియు సమాజ ప్రోత్సాహంలో పాతుకుపోయాయి. అస్సాంకు చెందిన మూసా తన పనితీరును క్రమశిక్షణతో కూడిన దినచర్య, కోచింగ్ మరియు అచంచలమైన కుటుంబ మద్దతుకు ఆపాదించాడు. నాగ్పూర్కు చెందిన ముస్లిం అమ్మాయి ముబాషిరా అంజుమ్, మదర్సా మరియు సాధారణ పాఠశాల రెండింటికీ చదువుతూ తన 12వ తరగతి పరీక్షలలో విజయం సాధించింది. కుటుంబాలు, విద్యార్థులు మరియు సమాజ సంస్థల మధ్య సహకారం భాషా అడ్డంకులు వంటి అడ్డంకులను అధిగమించడంలో ఎలా సహాయపడుతుందో ఆమె సాధించిన విజయం వివరిస్తుంది. విజయ గాథలు స్ఫూర్తిదాయకంగా ఉండటంతో పాటు వైవిధ్యంగా కూడా ఉంటాయి. అరీబా ఉమర్ హంగోరా మరియు మోమిన్ ముబాజ్ మహారాష్ట్ర %ఽూజ% పరీక్షలలో రాణించారు, మతపరమైన విద్య మరియు విద్యా నైపుణ్యం కలిసి ఉండగలవని నిరూపించారు. విశ్వాసం మరియు ఆధునిక విద్య అననుకూలమనే భావనను వారి కథలు సవాలు చేస్తున్నాయి. భారతదేశపు మొట్టమొదటి మహిళా ముస్లిం న్యూరో సర్జన్ అయిన మరియం అఫీఫా అన్సారీ వంటి మార్గదర్శకులు ఉన్నత వృత్తులలో ధైర్యమైన మార్గాలను ఏర్పరుచుకుంటున్న ముస్లిం మహిళల ఆవిర్భావానికి ఉదాహరణగా నిలుస్తారు. యుపిలోని సరస్వతి విద్యా మందిర్ ప్రిన్సిపాల్ యుగుల్ కిషోర్ మిశ్రా చేసిన పరిశోధనలో మూడు సంవత్సరాలలో ముస్లిం నమోదులలో గణనీయమైన 30% పెరుగుదల వెల్లడైంది, ఇది నిశ్చితార్థం మరియు ఆకాంక్ష యొక్క విస్తృత ధోరణిని నొక్కి చెబుతుంది.

ఈ ప్రతిష్టాత్మక విద్యార్థులకు భారతీయ సంస్థలు మద్దతు ఇస్తున్నాయనడానికి ఆధారాలు పెరుగుతున్నాయి.

ప్రభుత్వ పథకాలు, స్కాలర్షిప్లు మరియు రిజర్వేషన్ విధానాలు మైనారిటీ మరియు వెనుకబడిన వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా రూపొందించబడ్డాయి. 2016 మరియు 2021 మధ్య, కేంద్రప్రభుత్వ చొరవలు ముస్లిం విద్యార్థులకు 2.3 కోట్లకు పైగా స్కాలర్షిప్లను అందించాయి, ఇవి దాదాపు 19,904 కోట్లు. ఈ ప్రయత్నాలు విస్తరిస్తున్న ఆర్థిక భద్రతా వలయాన్ని ప్రతిబింబిస్తాయి. ఉన్నత విద్యలో తక్కువ ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ - నమోదు చేసుకున్న విద్యార్థులలో ముస్లింలు 4.6% మాత్రమే ఉన్నారు, %ాదీజ% మరియు SC శాతాల కంటే చాలా తక్కువ. అధిక సాధకుల సంఖ్య పెరుగుతోంది అంటే మార్పు జరుగుతోందని సూచిస్తుంది. ఈ ఉదాహరణలు పట్టుదల, వనరుల నైపుణ్యం మరియు స్టీరియోటైప్లను ధిక్కరించడం ద్వారా విజయాన్ని పునర్నిర్వచించాయి.

ప్రభుత్వం, NGOలు మరియు విశ్వాస ఆధారిత సంస్థల మధ్య సహకార ప్రయత్నాలు విద్యను పొందే అవకాశాన్ని మెరుగుపరుస్తున్నాయి మరియు ఆశయాన్ని పెంపొందిస్తున్నాయి. ముస్లిం సాధకుల పెరుగుదల భారతదేశంలోని మైనారిటీ వర్గాల చుట్టూ ఉన్న కథనంలో పరివర్తనను ప్రతిబింబిస్తుంది. నేటి విద్యార్థులు భాష, మతం మరియు ఆర్థిక శాస్త్రం యొక్క అడ్డంకులను అధిగమించి, దృఢ సంకల్పం మరియు మద్దతుతో అంచనాలను ధిక్కరిస్తున్నారు. ఈశాన్య భారతదేశం వంటి ప్రాంతాలలో, మూసా కలీమ్ వంటి సాధకులు స్థానిక చిహ్నాలుగా మారారు, పాఠశాలలు మరియు విధాన రూపకర్తలను మరింత సమగ్ర అభ్యాస వాతావరణాలను నిర్మించడానికి ప్రేరేపించారు.

ఉదాహరణకు అసమానతలు కొనసాగుతున్నప్పటికీ, 2022లో విజయవంతమైన %ఖూాజ% అభ్యర్థులలో ముస్లింలు కేవలం 2.9% మాత్రమే ఉన్నారు - %చీజుజు% మరియు బోర్డు పరీక్షలలో టాపర్ల సంఖ్య పెరుగుతుండటం పునాది పురోగతి సాధిస్తున్నదని సూచిస్తుంది. స్థిరమైన కోచింగ్ మరియు స్కాలర్షిప్ చొరవల అమలు ఆశాజనకమైన పథాన్ని సూచిస్తుంది. భారతదేశం తన పూర్తి సామర్థ్యాన్ని గ్రహించడానికి అన్ని నేపథ్యాల నుండి విద్యార్థులను సాధికారపరచడం చాలా కీలకమైన సమయంలో ఉంది.

అమీనా, మూసా, ముబాషిరా మరియు అనేక మంది ఇతరుల కథలను వివిక్త విజయాలుగా చూడకూడదు.

అవి మార్గదర్శకత్వం, ఆర్థిక సహాయం, సామూహిక నమ్మకం మరియు అవిశ్రాంత ఆశయంతో నడిచే కొత్త విద్యా పర్యావరణ వ్యవస్థ యొక్క పెరుగుదలను సూచిస్తాయి. ముస్లిం విద్యార్థులు భారతదేశంలో విద్యా విజయాన్ని పునర్నిర్వచించడమే కాదు - బహుత్వ, మెరిటోక్రటిక్ సమాజంలో చెందడం అంటే ఏమిటో వారు తిరిగి ఊహించుకుంటున్నారు. అవకాశం దృఢ సంకల్పాన్ని కలిసినప్పుడు ఏ మూల నుండి అయినా శ్రేష్ఠత ఉద్భవించగలదని వారి ప్రయాణాలు రుజువు చేస్తాయి. విభిన్న మరియు ప్రజాస్వామ్య భారతదేశం యొక్క భవిష్యత్తు, నేపథ్యంతో సంబంధం లేకుండా ప్రతి బిడ్డ సామర్థ్యాన్ని అన్లాక్ చేయడంలో ఉందని ఈ విద్యార్థులు మనకు చూపిస్తున్నారు.

## ఎస్బిఎమ్ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూలై 24 ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా : నియోజకవర్గంలోని పుల్కల్ మండల పరిధిలో గల యస్, ఇటిక్యాల గ్రామంలో (యస్ బి ఎం ) కమిటీ సభ్యులు అశోక్ రెడ్డి, కోఆర్డినేటర్ స్వామి, ఆధ్వర్యంలో నేటి రోజు 24,7,2025, నాడు వారి బృందంతో,కలిసి వర్షాకాలం కావడంతో గ్రామంలోని పరిసరాల పరిశుభ్రతపై, అవగాహన కల్పించేందుకు గ్రామంలోని స్కూల్, మజీద్, చర్చి, అంగన్వాడి సెంటర్ లను ,ఇలా గ్రామంలోని పరిసరాలను పర్యవేక్షించి, గ్రామంలోని ప్రజలకు పరిసరాలపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్క కుటుంబం మరుగుదొడ్లను వాడాలని, అలాగే పరిసరాలను పరిశుభ్రంగా,ఉంచుకోవాలని, దోమల బాధతో ఇబ్బందిపడి జ్వరాల పాలు కాకుండా



చూసుకోవాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో ఈయనతోపాటు, ఏపీవో సంతోష్,(ఎంపీఓ) వెంకటరెడ్డి, పంచాయతీ సెక్రెటరీ అరవింద్, ఫీల్డ్ అసిస్టెంట్ సూర్రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు



ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూలై 24 ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా: చౌటకూర్, మండలంలోని సింగూర్, క్రాస్ రోడ్డు వద్ద,గల ( ఎంఎస్) ఫంక్షన్ హాల్ లో అందోల్ నియోజకవర్గం లోని మహిళలతో,ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలను, బుధవారం నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని మహిళ సమైక్య సంఘాల సభ్యులతో కలిసి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, త్రిష,దామోదరులు హాజరై, ప్రారంభించారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి అని అన్నారు,నియోజకవర్గ మహిళలు అన్నిరంగాలలో అభివృద్ధి చెందే విదంగా,రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు అదేవిదంగా మహిళా శక్తి పథకం ద్వారా,సంగారెడ్డి, పట్టణములో పెట్రోల్ పంపు,ఆందోల్, గ్రామంలో మహిళా నర్సింగ్ కళాశాలను,కుడా ప్రారంభించమన్నారు, నియోజకవర్గంలోని అన్ని మండలాల మహిళలు, సమైక్య సంఘాల సభ్యులతో కలిసి, మహిళా శక్తి మండల అధ్యక్షులను ఎన్నుకున్నారు మహిళలకు 10,లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తామని అన్నారు, ఆరోగ్య భీమా ద్వారా గ్రూపులలో ఉన్న మహిళలకు, 10, లక్షల ఆరోగ్య భీమా ఉండున్నారు, ఆగస్టు 8వ తేదీన మండల కేంద్రాల్లో మహిళా శక్తి విజయోత్సవాలు, 9వ తేదీన గ్రామ మహిళ శక్తి విజయోత్సవాలు, నిర్వహించాలని తెలిపారు, మహిళా మండల అధ్యక్షులు మాట్లాడుతూ, ప్రతి మండలానికి ఒక పెట్రోల్ పంపు, కుట్టు మిషన్లు, మందు స్ప్రే డ్రోన్లను, అందించాలని, ప్రతి గ్రామంలో మహిళా శక్తి భవనాలను నిర్మించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో (టీజీఐఐసీ) చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి,




జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, (డి ఆర్ డి ఓ) అధికారులు, ఆందోల్ ఆర్డీవో పాండు, చౌటకూర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నత్తి దశరథ్, పుల్కల్ మండల పార్టీ అధ్యక్షుడు, ఎం,దుర్గారెడ్డి. ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, చౌటకూర్ మండల తహసిల్దార్ అనుదీప్, ఆర్ఐ, ప్రమోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు....ఖ

# నల్ల పోచమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమం



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** అమావాస్య శుభ సందర్భంగా, బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు గురువారంనాడు కోటి బ్యాంక్ స్ట్రీట్‌లోని రాణి పార్క్ సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పేదలకు సేవ చేయడం విలువలను కాపాడటం లక్ష్యంగా ఈ కార్యక్రమం గొప్ప భక్తి మరియు సమాజ స్ఫూర్తితో జరిగింది. అనేక మంది బజరంగ్ సేన సభ్యులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. హాజరైన వారిలో శ్రీకాంత్, హరి, సతీష్, బాలాజీ, నరేష్, లక్ష్మణ్, చోటు మరియు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి దోహదపడిన ఇతర అంకితభావంతో పనిచేసే స్వచ్ఛంద సేవకులు ఉన్నారు.

బజరంగ్ సేన తెలంగాణ అంతటా సామాజిక మరియు మతపరమైన సేవకు తన నిబద్ధతను కొనసాగిస్తోంది.

# క్రియేటర్లు కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలి
## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




హైద్రాబాద్ జులై 24 )క్రియేటర్లు కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టి గిరిజన, మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఏఐజి డెవలప్‌మెంట్ సహకారంతో మరియు కళారాజ్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో టీఎస్ ఎఫ్ఏ 2025 సామాజిక, సినీ రంగాలలో విశిష్ట సేవలందించిన క్రియేటర్లకు అవార్డులను ప్రధానం చేశారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రముఖులకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ యుగంలో సృజనాత్మకతను వెలికి తీయాలన్నారు. క్రియేటర్లు కొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని, ప్రభుత్వ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. సినీ రంగానికి కళారాజ్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఏఐజి డెవలప్‌మెంట్ చైర్మన్ మొహమ్మద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ.. టీఎస్ఎఫ్ఏ 7వ ఎడిషన్‌ను ప్రారంభించడం తనకు ఆనందంగా, గర్వంగా ఉందన్నారు.ప్రపంచ సృజనాత్మక సహకారానికి చిహ్నం అని అభివర్ణించారు. ఏఐజి దీర్ఘకాలిక విజన్ ను వివరించారు. టీఎస్ఎఫ్ఏ అందిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తినే ఉపరాష్ట్రపతిగా నియమించాలి
## ప్రధాన మంత్రికి విజ్ఞప్తి చేసిన తెలంగాణ ఉద్యమకారుల కమిటీ



హైద్రాబాద్ జులై 24 తెలంగాణ ఉద్యమ కారుల కమిటీ తెలంగాణ రాష్ట్రానికి చెందిన వ్యక్తినే ఉపరాష్ట్రపతిగా నియమించాలని ప్రధాన మంత్రికి తెలంగాణ ఉద్యమకారుల కమిటీ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు బండి రమేష్ గన్ ఫౌండ్రిలో మాట్లాడుతూ... తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత, జాతీయ స్థాయిలో అత్యున్నత పదవుల్లో తమ ప్రాంతానికిప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఇలాంటి నిర్ణయం భారత దేశ భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబించి, దేశ ఐక్యతను బలోపేతం చేస్తుందన్నారు. ఇది తెలంగాణ ప్రజల ఆకాంక్ష, అభివృద్ధి కోసం అందించిన సేవలకు గౌరవంగా నిలుస్తుందన్నారు. తమ అభ్యర్థనను మన్నించి తెలంగాణ రాష్ట్రానికి అవకాశం కల్పిస్తారన్న ఆశాభావన్నీ వ్యక్తం చేసారు.

## ప్రజా పాలనను ఆశీర్వదించు స్వామీ!
## శ్రీ కాలభైరవ స్వామిని వేడుకున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




యాదగిరిగుట్ట ,జూలై 24:రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని.. ప్రజాభిమానం చూరగొంటున్న ప్రజా పాలన సజావుగా కొనసాగేలా ఆశీర్వదించు స్వామి... అని శ్రీ కాలభైరవ స్వామి దేవుడిని కోరుకున్నట్లు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. శ్రీ శనీశ్వర దేవుని కుమారుడైన శ్రీ మాందేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన జరిగిన అమావాస్య రోజున శ్రీ కాలభైరవ స్వామిని దర్శించుకోవడం మహద్భాగ్యమని ఆయన అన్నారు. గత 15 సంవత్సరాల కాలంగా యాదిగిరి గుట్టకు కేవలం మూడు కిలోమీటర్ల సమీపంలో గోసేవ ఆశ్రమాన్ని స్థాపించి ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు అందిస్తున్న శ్రీ బోధానందగిరి స్వామి సేవలను ఆయన కొనియాడారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ నిధులతో ఆశ్రమంలోని శ్రీ కాలభైరవ దేవాలయం తో పాటు చేరువలోని శ్రీ వీరభద్రస్వామి ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. దురలవాట్లను, చెడు వ్యసనాలను త్యజించేందుకు వారంలో ఒక్కరోజైనా దేవాలయాన్ని సందర్శిస్తే మార్పు కనిపిస్తుందని ఐలయ్య అన్నారు.

# ఆన్ లైన్ బెట్టింగ్ ముఠా అరెస్టు

ఒంగోలులో ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను నిర్వహిస్తూ యువతను చెడగొడుతూ వారి బ్యాంకు ఖాతా వివరాలను విదేశాలకు పంపుతున్న ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ దామోదర్ మీడియాకు వెల్లడించారు. నలుగురిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఎస్పి అన్నారు. నిందితుల నుంచి మొబైల్ ఫోన్స్ సిమ్ కార్డ్స్ కొంత నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. యువత బెట్టింగ్ యాప్స్ కు దూరంగా ఉండాలన్నారు.

## శాస్త్రోక్తంగా శ్రీ మాందే శ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన
## భక్తులతో కిటకిట లాడిన శ్రీ బోధానందగిరి స్వామీ గోసేవ ఆశ్రమం
## ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పూజలు






యాదగిరిగుట్ట, జూలై 24 మంగళ వాయిద్యాలు మోగుతుండగా... మంత్రోచ్ఛరణలు జరుగుతుండగా... భక్తజనులు జేజేలు పలుకుతుండగా... అత్యంత శాస్త్రోక్తంగా గుళిక కాలంలో శ్రీ మాందేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన జరిగింది .దీంతో యాదగిరిగుట్ట పట్టణానికి సమీపంలో మల్లాపురం మార్గంలో సైదాపురం గ్రామ పరిధిలోని శ్రీ బోధానంద గిరి స్వామి గోసేవ ఆశ్రమం తెలంగాణ రాష్ట్రంలో తొలి శ్రీ మాందేశ్వర స్వామి ఆలయం కలిగిన ఆశ్రమంగా ఆధ్యాత్మిక చరిత్రలో నిలిచిపోనుంది .ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ బోదానందగిరి స్వామి నేతృత్వంలో కన్నుల పండుగ గా కొనసాగిన ఈ విగ్రహ ప్రతిష్టాపనలో వేలాదిమంది అభిమానులు, భక్తులు , అనేక మంది ప్రజాప్రతినిధుల తోపాటు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కూడా పాల్గొని పూజలుచేశారు. గ్రహ దోషాలు, అనారోగ్యాలు, కష్టాలు నష్టాలు, ప్రమాదాలు ఇలా అనేక సమస్యలతో బాధపడుతున్న వారు శ్రీ మాందేశ్వర స్వామి వారిని కొలిస్తే చాలు అన్ని అడ్డంకులు తొలగుతాయని... సుఖశాంతులు.. అష్ట ఐశ్వర్యాలు ...సంపూర్ణ ఆరోగ్యం వంటివి కలుగుతాయని ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ బోధానందగిరి స్వామి భక్తులకు సెలవిచ్చారు. శ్రీ శనీశ్వరుని కుమారుడే శ్రీ మాందేశ్వర స్వామి అని... ఈశ్వర శబ్దంతో వచ్చే దశమ శక్తి స్వరూపమే శ్రీ స్వామివారు అని అన్నారు. దర్శనం తో పాటు అభిషేకాలు, అర్చనలు ,హెూమాల వంటివి చేస్తే చాలు అత్యంత శక్తివంతుడైన శ్రీ మాంగేశ్వర స్వామి అనుగ్రహిస్తాడని స్వామీజీ వివరించారు. భక్తుల దాతల సహాయ సహకారాలతో లింగ రూప ప్రతిష్టాపనతో దర్శనమిస్తున్న శ్రీ మాందేశ్వర స్వామి ఆలయ నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఆశ్రమ ప్రాంగణంలో శ్రీ కాలభైరవ శక్తిపీఠం ఆలయం కూడా ఉండడంతో సకల దోష నివారణకు ఆలయ సందర్శన తోడ్పడ నుంది .విగ్రహ ప్రతిష్టాపనలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న పలువురు భక్తులు మాట్లాడుతూ... ఇప్పటివరకు శ్రీ శనీశ్వరుని కుమారుడైన శ్రీ మాందేశ్వర స్వామి దర్శనంకోసం ఇతర రాష్ట్రాలకు వెళ్ళవలసి వచ్చేది, ఇక వ్యయప్రాయాసలకు లోను కావలసిన పనిలేదు ,రాష్ట్ర రాజధానికి అతి చేరువలోనే ప్రశాంత వాతావరణంలో శ్రీ భోధానందగిరి స్వామి గో సేవ ఆశ్రమంలో కొలువైన శ్రీ మాందేశ్వర స్వామి ఆలయం సకల జనులకు అందుబాటులోకి వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. విచ్చేసిన వందలాదిమంది భక్తులకు తేనీరు, అల్పాహారం , భోజనాలు ఏర్పాటు చేసిన ఆశ్రమ నిర్వాహకులను భక్తులు అభినందనలతో ముంచెత్తారు.

## ఆరోగ్యం జాగ్రత్త....
## త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రండి



**తాండూరు ప్రజాబలం ప్రతినిధి:** ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపి త్వరగా కోలుకొని, ప్రజాక్షేత్రంలోకి వచ్చి మీ అమూల్య సేవలు అందివ్వాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి గౌరవ పి. శ్రీశైల్ రెడ్డి ఆకాంక్షించారు.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్ గారి సతీమణి సునీత సంపత్ ఇటీవల ప్రమాదానికి గురైన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి ఆమెని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాద సంఘటన జరిగిన తీరుని తెలుసుకొన్నారు. ప్రజలకు మీ సేవలు ఎంతో ముఖ్యమని మీరు త్వరగా భగవంతుని కృపాకటాక్షాలతో కోలుకొని తిరిగి మళ్లీ ప్రజా సేవకు పునరంకితం అవ్వాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

శ్రీశైల్ రెడ్డి వెంట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్ చారి, బషీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి (రాజు పటేల్)మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్, పాండురంగారెడ్డి చందర్, యువ నాయకులు ఇంతియాజ్ పటేల్ తదితరులు ఉన్నారు

# ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నియోజకవర్గం లో సుడిగాలి పర్యటన



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూలై 24**ఎమ్మెల్సీ టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్మూరి వెంకట్ హుజరాబాద్ నియోజకవర్గం లో సుడిగాలి పర్యటన చేశారు. నియోజకవర్గంలోని కమలాపూర్, ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల కాలంలో శుభకార్యాలకు హాజరుకాని కుటుంబ సభ్యులను కలిసి వారికి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇటీవల కాలంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి వారికి సానుభూతిని తెలిపారు. ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ఫిషర్ మెన్ చైర్మన్ బండి మల్లేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. బండి మల్లేష్ మండలంలోని గ్రామంలోని సమస్యలను వెంకట్ దృష్టికి తీసుకెళ్లగా జిల్లా మంత్రుల, జిల్లా అధికారులతో మాట్లాడి గ్రామంలో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నుండి నిధులను మంజూరు చేయిస్తారని హామీ ఇచ్చారని మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గని. శ్రీనివాస్, రామకృష్ణ, కృష్ణమోహన్, శ్యామ్ సుందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కోటపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు





**తాండురు ప్రజాబలం ప్రతినిధి:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం పురస్కరించుకొని కోటపల్లి మండల కేంద్రంలో కేక్ కట్ చేసుకుని స్వీట్లు పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కేటీఆర్ తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రభుత్వంలో ఐటీ శాఖ ద్వారా భారత దేశంలోనే తెలంగాణ ప్రాముఖ్యతను వివరించి హైదరాబాద్ కు ఐటి అబ్ తీసుకువచ్చిన మహనీయుడు కేటీఆర్ అని గుర్తు చేసుకోవడం జరిగింది. తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన కేటీఆర్ కి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి నిండు నూరేళ్లు ఆయుష్షు ఇవ్వాలని కోటపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ద్వారా ఆ భగవంతున్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉప్పరి మహేందర్, బంటారం పిఎసిఎస్ మాజీ చైర్మన్ రామచందర్ రెడ్డి, మండలం సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అమర్నాథ్ రావు, సీనియర్ నాయకులు మల్లేశం, అన్నా సాగర్ కృష్ణ, బుగ్గాపురం వెంకటేశం ,రత్నయ్య, సంతోష్ కుమార్, ఇక్బాల్, దశరథం ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు కేసీఆర్ పుట్టిన రోజు దీవెన



**మెదక్ ప్రజాబలం ప్రతినిధి:** తన పుట్టిన రోజు సందర్భంగా తన తండ్రి, పార్టీ అధినేత, కేసీఆర్ నుంచి బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశీర్వాదం తీసుకున్నారు.

తన భార్య శైలిమ ,పుత్రుడు హిమాన్షు ను తోడ్కొని ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న కేటీఆర్, తన తల్లిదండ్రులను కలిసి పాదాభివందనం చేశారు.

ఈ సందర్భంగా, తన పుత్రున్ని ఆలింగనం చేసుకున్న కేసీఆర్ వారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు, నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కేసీఆర్ శోభమ్మ దంపతులు కేటీఆర్ ను ఆశీర్వదించారు.



# మణికొండలో కే.టి.ఆర్ జన్మదిన వేడుకలు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 24 జూలై 2025** భారత రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట తారక రామారావు యొక్క జన్మదిన శుభ సందర్భముగా గురువారం రోజున మణికొండ మున్సిపాలిటి పరిధిలోని పుప్పాలగూడ బాలాజీ నగర్ లో గల నల్ల పోచమ్మ దేవాలయంలో అమ్మవారి పూజాదికాలు జరిపిన పిదప ఆలయ పురోహితుల వేదమంత్రాలతో అమ్మవారికి అభిషేక అర్చనలు గావించి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తుల తుగుతూ కలకాలం ప్రజా సంక్షేమ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటు వర్ధిల్లాలని ఆశీర్వదించడం తత్ పర్యంతం అంగ రంగ వైభవముగా భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ స్థానిక సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్న జన్మదిన వేడుకల కేక్ కటింగ్ జరుపుకొని అన్న ప్రసాద వితరణ గావించడం జరిగినది.






# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**తాండూరు ప్రజాబలం ప్రతినిధి:** గురువారంనాడు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నివాసం నందు బీఆర్ఎస్ పార్టీ మీడియా అధికార ప్రతినిధి శ్రీశైల్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది....

ఇట్టి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల నరసింహులు, శ్రీనివాస్ చారి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, నాలుగు మండలాల అధ్యక్షులు నర్సిరెడ్డి (రాజు పటేల్) కోహిర్ శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, మహిళ కన్వీనర్ శకుంతల, మాజీ సర్పంచ్ లు రాజప్ప గౌడ్, జనార్ధన్ రెడ్డి, శ్రావణ్ కుమార్, మండల సీనియర్ నాయకులు రమేష్, గౌరీ వెంకటేశం, పాండురంగారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రవీందర్ సింగ్, చంద్రశేఖర్ రెడ్డి, శివకుమార్, చందర్, యువ నాయకులు తాహేర్ బాండ్, రఘు రెడ్డి,ఇంతియాజ్ పటేల్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రోహిత్ అన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డిలో ఘనంగా కేటీఆర్ జన్మదినవేడుకలు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 24(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/** జిల్లా కేంద్రంలో మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి,సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు జరిగాయి. కేటీఆర్ జన్మదిన సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకొని రాష్ట్రానికి మరిన్ని సేవలు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం మాజీ సి డి సి చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, డా.శ్రీహరి, చింత గోపాల్, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి,పాండురంగం, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, విఠల్, ఆంజనేయులు, వీరేశం, గోవర్ధన్ రెడ్డి, రషీద్, మజీద్, శ్రవణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు , పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మర్పల్లిలో కేటీఆర్ పుట్టినరోజు సంబరాలు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 24( ప్రజాబలం )** వికారాబాద్ జిల్లా:మర్పల్లి/మండల కేంద్రంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సంబరాలు ఘనంగా నిర్వహించారు,బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు,అనంతరం మర్పల్లి నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అబ్దుల్ రఫ్,ని మర్యాదపూర్వకంగా కలిశారు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ మధుకర్,మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి,మాజీ కో అప్షన్ సోహెల్,మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు మధుకర్,సీనియర్ పార్టీ నాయకులు మంగలి రమేష్,నాయబ్ గౌడ్,రచయ్య,అశోక్,అంజయ్య గౌడ్ మాజీ పిఏసిఎస్,ఏఎంసి డైరాక్టర్లు సీనియర్ నాయకులు గౌసో ద్దీన్,యాదయ్య టౌన్ పార్టీ అధ్యక్షులు గఫ్ఫార్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పుట్టినరోజు సంబరాల్లో పాల్గొన్నారు.




## కూటమి ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు తప్పదు

## ఎమ్మెల్యే పర్వతరెడ్డి

నెల్లూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను లక్ష్యంగా చేసుకొని పెడుతున్న అక్రమ కేసులతో. కూటమి ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు తప్పదని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు నెల్లూరు వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కాకాణి గోవర్ధన్ రెడ్డి పై మోపిన అక్రమ మైనింగ్ కేసుతో. జిల్లాలో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారన్నారు. తాజాగా అనిల్ ను అరెస్టు చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు.

వైసీపీ కీలక నేతలు, మాజీ మంత్రులను అరెస్ట్ చేయాలని ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. విడదల రజని, నాని, అనిల్, ప్రసన్నను అరెస్ట్ చేసేలా ప్రభుత్వం లిస్ట్ రెడీ చేస్తుందని అయన అన్నారు. ఇలాంటి అరెస్ట్ రాజకీయాలు సరికావని అయన హితవు పలికారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com